@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512
మీ మన వార్త
AP EDITION
విజయవాడ
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సంపుటి : 2
సంచిక : 260
శనివారం 3 అక్టోబర్ 2026
పేజీలు : 8 వెల : 5/-

విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జ్‌లు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు



- మండే ఎండల వేళ ఐఎండి గుడ్‌న్యూస్
- కేరళలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు విస్తారంగా వర్షాలు
- అక్టోబర్ 4- 6 మధ్య భారీ వర్షాలకు అవకాశం
- తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటకలోనూ వానలు
- ఏపీ, రాయలసీమలో బలమైన ఈదురుగాలుల హెచ్చరిక

# రతనాల సీమగా రాయలసీమ




- అనంత్ అంబానీ తెలుగు బిడ్డ.. మనందరి ముద్దు బిడ్డ
- ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవసాయంలో మార్పులకు నాంది
- సీఎం చంద్రబాబు వెల్లడి
- రైతుల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు
- కేంద్రమంత్రి నిర్మల సీతారామన్
- రూ.1 లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**మదనపల్లె**

ఇవాళ్టి నుంచి అనంత్ అంబానీ తెలుగు బిడ్డ.. మనందరి ముద్దు బిడ్డ. ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ వ్యవసాయ రంగంలో పెనుమార్పులకు నాంది పలుకుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అన్నమయ్య జిల్లా- మదనపల్లెలో అంతర్జాతీయ ఉద్యాన కేంద్రం, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సీమ చరిత్రలో అక్టోబర్ 2, 2026 నిలిచిపోతుంది. రాయలసీమను రతనాల సీమగా చేస్తామని చెప్పాం.. చేసి చూపించాం. అన్నదాతకు ఉపయోగపడేలా గ్లోబల్ హార్టికల్చర్ హబ్. ఐఐవీలో మేనేజ్ మెంట్ లీడర్లు, ఐఐఖీ టెక్నాలజీ నిపుణులు తయారవుతారు. అనంత్ అంబానీ ఏ ప్రాజెక్ట్ చేపట్టినా జయప్రదం చేసేవరకూ వదిలిపెట్టరు. మోదీ సహకారంతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా మార్చబోతున్నాం. - మిగతా3లో

# ఉపాధ్యాయుల కేడర్ ఖరారు

- జిల్లా స్థాయిలోనే ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లు
- 95 శాతం పోస్టులు స్థానికులకే
- రాష్ట్రంలో ఉపాధ్యాయుల కేడర్, స్థానికతను నిర్ధారిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లు, వారి సమాన కేడర్ ఉద్యోగులను జిల్లా కేడర్‌గా ప్రభుత్వం ప్రకటించింది.




**అమరావతి**

రాష్ట్రంలో ఉపాధ్యాయుల కేడర్, స్థానికతను నిర్ధారిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రపతి ఉత్తర్వులు–2025 కు అనుగుణంగా సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ అసిస్టెంట్లు, వారి సమాన కేడర్ ఉద్యోగులను జిల్లా కేడర్‌గా ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు నిబంధనలను నిర్దేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి.సాయి ప్రసాద్ వేర్వేరు జీవోలు విడుదల చేశారు. మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలల్లో పనిచేసే 23 రకాల టీచర్లను జిల్లా కేడర్‌లో చేర్చారు. ఇందుకు సంబంధించి - మిగతా3లో



# జాతిపితకు ఘన నివాళి

- మహాత్మా గాంధీకి ప్రధాని మోదీ, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి నివాళి
- రాజ్‌ఘాట్‌లో బాపూజీకి అంజలి ఘటించిన ప్రధాని మోదీ
- నివాళులర్పించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, స్పీకర్ ఓం బిర్లా
- విజయ్‌ఘాట్‌లో శాస్త్రికి నివాళ లర్పించిన ప్రధాని, ప్రముఖులు

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే

- కాంగ్రెస్ జనతా పార్టీ డిమాండ్
- ముంబయి శివాజీ పార్క్‌లో భారీ నిరసన
- ముంబయి శివాజీ పార్క్ కేంద్రంగా కాంగ్రెస్ జనతా పార్టీ నిరసనలు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- బీజేపీకి వ్యతిరేకంగా ముంబైలోనే జెన్ నెక్స్ట్ ముంబై బృందం కూడా ఆందోళనలు



# పరిశుభ్రంగా ఉండాలంటే సామాజిక బాధ్యత రావాలి



- పరిశుభ్రత సామాజిక బాధ్యత.. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర
- చెత్తను సమస్యగా చూడడం లేదు
- సంపదగా మార్చుకునే విధానం ఉంది
- విజయవాడ ఏ కన్వెన్షన్‌లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం చంద్రబాబు
- స్వచ్ఛత అనేది ప్రజల జీవనంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు పిలుపు
- రాష్ట్రంలో జీరో గార్బేజ్ కోసం కృషి చేస్తున్నాం
- శుభ్రత విషయంలో రెండేళ్లుగా మార్పు కనిపిస్తోంది
- స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో మన పట్టణాలు, గ్రామాలు అద్భుతమైన ప్రతిభ కనపరుస్తున్నాయి

**అమరావతి**

స్వచ్ఛత అనేది ప్రజల జీవనంలో భాగం కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత అనుకునే ధోరణి మారాలని సూచించారు. ప్రజల ఆలోచనా విధానం కూడా స్వచ్ఛంగా ఉండాలని అన్నారు. విజయవాడ ఏ-కన్వెన్షన్‌లో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం పాల్గొన్నారు. స్వచ్ఛ గ్రామాలు, పట్టణాలు సంస్థలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. అదేవిధంగా నెట్ జీరో అంశంపై ఐఐటీ కాన్పూర్-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మధ్య సీఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం జరిగింది. ఈ క్రమంలో సీఎం మాట్లాడుతూ చెత్తను సమస్యగా ప్రభుత్వం చూడటం లేదని దాని నుంచి సంపద సృష్టించే విధానాలను అమలు చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో జీరో గార్బేజ్ కోసం కృషి చేస్తున్నామని, శుభ్రత విషయంలో రెండేళ్లుగా మార్పు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో మన పట్టణాలు, గ్రామాలు అద్భుతమైన ప్రతిభ కనపరుస్తున్నాయని తెలిపారు. 22 విభాగాల్లో, 130 రాష్ట్రస్థాయి అవార్డులు, 2044 జిల్లా స్థాయి అవార్డులు ఇస్తున్నామని అలానే స్వచ్ఛ - మిగతా3లో



# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

- 'సర్'లో తొలగించిన అర్హులను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు
- దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా విపక్షాలు నిరసనలు
- దీంతో కీలక ప్రకటన చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- సర్ ప్రక్రియలో తొలగించిన అర్హులైన ఓటర్లను ఓటర్ జాబితాలో చేర్చాలని ఆదేశాలు జారీ

# అమరావతి సురక్షితమైనది

- నిర్మాణాలు పూర్తయితే చుక్క నీరు నిలబడదు
- రాజధాని అమరావతిలో జరుగుతున్న నిర్మాణాలపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ
- నెదర్లాండ్ ఇంజనీర్ల సహాయంతో డిజైన్
- 200 సంవత్సరాల వర్షపు నమోదు ఆధారంగానే డిజైన్

**అమరావతి**

ఇటీవల కురిసిన వర్షానికి అమరావతి మునిగిపోతుందని కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ మండిపడ్డారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో కొద్దిమేర నీరు నిల్వ ఉందని, అలాగే వాగుల్లో ఉన్న నీటిని ముంపుగా చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాలు పూర్తయితే అమరావతిలో ఎక్కడా చుక్క నీరు నిలబడదని స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా పొన్నూరులో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మీడియాతో మాట్లాడారు. నెదర్లాండ్ - మిగతా3లో



# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాల్సిందే

మహారాష్ట్ర రాజధాని ముంబయిలో శుక్రవారం కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన జరిగింది. సర్ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్న సీజేపీ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలోనే అభిజిత్ దీప్కే నేతృత్వంలోని సీజేపీ పిలుపు మేరకు ముంబయి శివాజీ పార్క్‌లో నిరసనకు వేలాది మంది యువకులు, విద్యార్థులు, పౌర సమాజ ప్రతినిధులు తరలివచ్చారు. ఈ ఆందోళనలో గాంధీ కుటుంబానికి చెందిన తుషార్ గాంధీ, ప్రముఖ బాలీవుడ్ నటులు షబానా అజ్మీ, నసీరుద్దీన్ షా, సంగీత దర్శకుడు విశాల్ దద్లానీ కూడా పాల్గొని మద్దతు తెలిపారు. రాజకీయ పార్టీలు శివసేన, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన పార్టీలు కూడా నిరసనకు తమ మద్దతు ప్రకటించాయి. నిరసనకారుల్ని ఉద్దేశించి ప్రసంగించిన సీజేపీ నాయకుడు అభిజిత్ దీప్కే, నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అసమర్థంగా ఉందని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై జంతర్ మంతర్ వద్ద ఆందోళనలు జరిగిన 2 నెలల వ్యవధిలోనే మరోసారి తాము నిరసన చేపట్టాల్సి వచ్చిందని అన్నారు. మరోవైపు సీఈసీ తప్పక రాజీనామా చేయాల్సిందేనని, నేర విచారణ ఎదుర్కోవాల్సిందేనని దాదర్‌లో జరిగిన నిరసనలో సీజేపీ నాయకుడు అజింక్యా శిందే డిమాండ్ చేశారు. ఇంకా దిల్లీ పోలీసులు మళ్లీ క్రూరంగా ప్రవర్తించారని, మారండి లేకపోతే తామే మారుస్తామని సీజేపీ నాయకుడు సౌరవ్ దాస్ హెచ్చరించారు. అంతకుముందు అక్టోబర్ 2న శివాజీ పార్క్‌లో మధ్యాహ్నం 4 గంటలకు నిరసన చేపడతామని సీజేపీ ముందుగానే హెచ్చరించింది. పోలీసుల నుంచి అనుమతి లభించకపోయినప్పటికీ నిరసన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో యువత తరలివచ్చింది. నిరసన నేపథ్యంలో శివాజీ పార్క్ పరిసరాల్లో భారీగా పోలీసులు, భద్రతా సిబ్బందిని మోహరించారు. సమీపంలోని దాదర్ రైల్వే స్టేషన్ నుంచి వచ్చే మార్గాల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ పెద్ద సంఖ్యలోనే యువత శివాజీ పార్క్ వద్ద నిరసన ప్రాంతానికి చేరుకుంది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ త్రివర్ణ పతాకాలతో పాటు వివిధ ప్లకార్డులను ప్రదర్శించారు.



### సర్‌పై సీజేపీ ఆరోపణలు

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని సీజేపీ డిమాండ్ చేస్తోంది. 2025 ఓటర్ల జాబితాను మార్చకుండా నిలిపివేయాలని కోరుతోంది. ఇటీవల ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి- సర్ ప్రక్రియ సంబంధించి కొన్ని నిర్ణయాలు, ఉత్తర్వులపై 10 నెలల్లో 14 సార్లు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు జాతీయ మీడియా కథనం పేర్కొంది. ఈ నివేదికల ఆధారంగానే పలు ప్రతిపక్ష పార్టీలతో పాటుగా సీజేపీ కూడా సీఈసీ రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తోంది. అయితే మరోవైపు ఎన్నికల సంఘం మాత్రం ఈ ఆరోపణల్ని ఖండించింది. సర్ ప్రక్రియ సహా ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాలన్నీ ముగ్గురు సభ్యుల ఎన్నికల కమిషన్ ఏకగ్రీవంగానే తీసుకున్నవని స్పష్టం చేసింది.

సీజేపీ చేపట్టిన నిరసనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. ఎన్నికల సంఘం కమిషనర్లు ఇప్పటికే అన్ని అనుమానాలకు వివరణ ఇచ్చారని, ప్రతిపక్షాలు నకిలీ కథనాలు వ్యాప్తి చేస్తున్నాయని, దీనిని ప్రజలు నమ్మరని వ్యాఖ్యానించారు. మరోవైపు మహారాష్ట్ర మంత్రి, బీజేపీ నేత ఆశిష్ షెలార్ కూడా సీజేపీ నిరసనలపై తీవ్ర స్థాయిలో విరు చుకుపడ్డారు. ఈ ఆందోళనలను రాజ్యాంగ విరుద్ధ చర్యగా అభివర్ణించారు. సర్ ప్రక్రియపై ఏమైనా అభ్యంత రాలు ఉన్న ట్లయితే న్యాయపరంగా, రాజ్యాంగ బద్ధంగా ఎదుర్కోవాలని, వీధుల్లోకి వచ్చి అరాచకం సృష్టించడం సరికాదన్నారు.

### జెన్ నెక్స్ట్ ముంబయి కౌంటర్ ప్రొటెస్ట్

మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలకు వ్యతిరేకంగా 'జెన్ నెక్స్ట్ ముంబయి' పేరిట ఓ వర్గం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టింది. సీజేపీ నాయకులు రాజ్యాంగాన్ని దిగజార్చేలా మాట్లాడుతున్నారని, రాజ్యాంగ పరిరక్షణ కోసమే తాము ఇక్కడ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నట్లు సదరు బృందం ప్రతినిధులు చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే పోలీసులు పరిస్థితుల్ని నిశితంగా పరిశీలిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ వర్షాలు

వర్షాకాలంలో కూడా సమ్మర్‌లా ఎండలు మండుతుండగా, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తీపి కబురు అందించింది! నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ఉత్తర భారతంలో కొనసాగుతున్నా, దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం వర్షాలు కురిసే పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపింది. కేరళ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక వరకు పలు ప్రాంతాల్లో అక్టోబర్ 7 వరకు వానలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా కేరళ, మాహే ప్రాంతాల్లో అక్టోబర్ 2 నుంచి 7 వరకు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, అక్టోబర్ 4 నుంచి 6 మధ్య కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడొచ్చని అంచనా వేసింది.

### తెలుగు రాష్ట్రాల్లోనూ వర్షాలు

తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్ర, రాయలసీమలో అక్టోబర్ 2 నుంచి వర్షాలతో పాటు బలమైన గాలులు వీచే అవకాశం ఉంది. ఆ పరిస్థితి అక్టోబర్ 5 వరకు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. తెలంగాణలోనూ అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశముందని చెప్పింది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలపై ఏర్పడుతున్న వాతావరణ పరిస్థితుల ప్రభావంతో రాబోయే రోజుల్లో వర్షాల విషయంలో మార్పులు కనిపించొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

### తమిళనాడులో గాలుల వేగం

తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ 2న కేరళ, లక్షద్వీప్, తమిళనాడు ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తమిళనాడుతో పాటు కోస్తాంధ్ర, రాయలసీమలోనూ వాతావరణం మారే అవకాశం ఉంది. వర్షాలతో పాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ పరిస్థితులను గమనించాలని అధికారులు సూచిస్తున్నారు.



### కర్ణాటకలోనూ వానలు

కోస్తా కర్ణాటకలో అక్టోబర్ 2న విస్తారంగా వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కర్ణాటకలో అక్టోబర్ 5న అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో బెంగళూరు సహా దక్షిణ కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో వాతావరణం మారొచ్చు. మహారాష్ట్రలోని కోంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర ప్రాంతాల్లోనూ అక్టోబర్ 7 వరకు అక్కడక్కడ వర్షాలు పడే అవకాశం ఉంది.

### ఈశాన్య రాష్ట్రాల్లోనూ వర్షాలు

దక్షిణాదితో పాటు ఈశాన్య రాష్ట్రాల్లోనూ వర్షాల పరిస్థితి కొనసాగనుంది. అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలో అక్టోబర్ 2 నుంచి 7 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ 2న ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడొచ్చని ఐఎండీ తెలిపింది. అరుణాచల్ ప్రదేశ్‌లో కొన్ని చోట్ల భారీ వర్షం పడే అవకాశం ఉంది. ఒడిశా, బంగాల్, సిక్కిం, అండమాన్ నికోబార్ దీవుల్లో అక్టోబర్ 2 నుంచి 7 వరకు వర్షాలు పడొచ్చు. బిహార్, జార్ఖండ్‌లో అక్టోబర్ 5 నుంచి 7 మధ్య అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఛత్తీస్‌గఢ్‌లోనూ అక్టోబర్ 2 నుంచి 7 వరకు వర్షాలు పడే అవకాశం ఉంది.

### ఉత్తరాదిలో రుతుపవనాల వెనక్కి ప్రయాణం

అదే సమయంలో ఉత్తర భారతంలో నైరుతి రుతుపవనాల ఉపసంహరణ కొనసాగుతోంది. పంజాబ్, హరియాణా, రాజస్థాన్, ఉత్తర్?ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్‌లోని మరిన్ని ప్రాంతాల నుంచి రుతుపవనాలు త్వరలో వెనక్కి వెళ్లే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోనూ రుతుపవనాల ప్రభావం తగ్గుతోంది. అలా ఉత్తర భారతంలో వానలు తగ్గి వాతావరణం పొడిగా మారుతున్నా, దక్షిణ భారతంలో మాత్రం అక్టోబర్ మొదటి వారం వరకు వర్షాల ప్రభావం కొనసాగే పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా కేరళ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాబోయే రోజుల్లో వాతావరణ మార్పులను గమనించాల్సి ఉంటుంది.

# జాతిపితకు ఘన నివాళి

జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు జరిగాయి. దిల్లీలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులు గాంధీ, శాస్త్రికి నివాళులర్పించారు. ఉదయం రాజ్‌ఘాట్‌కు చేరుకున్న వారు గాంధీజీ స్మారకం వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం విజయ్‌ఘాట్‌ను సందర్శించి లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళులర్పించారు. రాజ్‌ఘాట్‌లో నిర్వహించిన సర్వధర్మ ప్రార్థనలోనూ ప్రముఖులు పాల్గొన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జిత్ సింగ్ సంధు, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్ తదితరులు మహాత్మా గాంధీకి పుష్పాంజలి ఘటించారు. దిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

### శాంతి, అహింస మరింత అవసరం

గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము 'ఎక్స్' వేదికగా సందేశాన్ని పంచుకున్నారు. మహాత్మా గాంధీ జీవితం, ఆదర్శాలకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గౌరవం ఉందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో యుద్ధాలు, సంఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో గాంధీ శాంతి, అహింస సందేశానికి మరింత ప్రాధాన్యం ఏర్పడిందని పేర్కొన్నారు. దేశ ప్రజల తరఫున గాంధీకి గౌరవపూర్వక నివాళులు అర్పిస్తున్నట్లు రాష్ట్రపతి తెలిపారు. సహానుభూతి, సమ్మిళిత విధానాలకు ప్రాధాన్యతనిస్తూ 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా దేశం ముందుకు సాగుతోందన్నారు. ఈ లక్ష్యం అందరి సంక్షేమాన్ని కోరుకునే గాంధీ 'సర్వోదయ' స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని చెప్పారు. నైతిక ప్రవర్తన, క్రియాశీల భాగస్వామ్యంతో శక్తివంతమైన, అభివృద్ధి చెందిన, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణానికి నిబద్ధతను పునరుద్ఘాటించాలని పిలుపునిచ్చారు.

### బాపూజీ జీవితం మార్గదర్శకం

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ కూడా గాంధీకి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ జీవితం, సందేశం శాంతి, కరుణ, నిస్వార్థం, సేవాభావాలకు శాశ్వత దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు. గాంధీ ఆశించిన విలువలకు కట్టుబడి, న్యాయబద్ధమైన, సామరస్యపూర్వకమైన, సమ్మిళిత సమాజ నిర్మాణానికి అంకితం కావాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ గాంధీకి నివాళులర్పిస్తూ 'ఎక్స్'లో సందేశం పంచుకున్నారు. బాపూజీ జీవితం మొత్తం సత్యం, అహింస, కరుణ, సేవలకు మార్గదర్శిగా నిలిచిందన్నారు. ఆయన సందేశాలు ప్రతి యుగంలో మానవాళికి మార్గనిర్దేశం చేస్తూనే ఉంటాయని పేర్కొన్నారు. గాంధీ కాలాతీత సందేశం మనల్ని ఉత్తమ సమాజం, సమైక్య భారత్ వైపు నడిపిస్తూనే ఉండాలని అన్నారు. గాంధీ ఆలోచనలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ప్రేరేపించాయని ప్రధాని పేర్కొన్నారు. మానవాళితో పాటు గాంధీ ఆలోచనల ప్రవాహం కొనసాగుతున్నంత కాలం అవి ఎప్పటికీ ప్రాసంగికంగానే ఉంటాయని అన్నారు. గాంధీజీ స్వదేశీ, ఖాదీకి ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తుచేస్తూ అక్టోబర్ 2న కనీసం ఒక ఖాదీ ఉత్పత్తిని కొనుగోలు చేసి 'ఇది స్వదేశీ' అని గర్వంగా చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

### శాస్త్రి సేవలను గుర్తుచేసుకున్న ప్రధాని

లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ఆయనకు నివాళులర్పించారు. శాస్త్రి నిరాడంబరత, దేశం పట్ల అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. మరో వీడియో సందేశంలో శాస్త్రి ఇచ్చిన 'జై జవాన్, జై కిసాన్' నినాదాన్ని గుర్తుచేశారు. దేశ సైనికులు, రైతులకు ఆయన అందించిన స్ఫూర్తిని ప్రస్తావించారు. వినయపూర్వకమైన వ్యక్తిత్వం కలిగినప్పటికీ శాస్త్రి దృఢమైన నాయకుడని ప్రధాని పేర్కొన్నారు. దేశం పట్ల ఆయనకున్న నిస్వార్థ భక్తి, ప్రధాన మంత్రిగా తన స్వల్ప పదవీకాలంలో దేశానికి సేవలందించేందుకు దోహదపడిందన్నారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ విజయ్‌ఘాట్‌కు వెళ్లి శాస్త్రికి నివాళులర్పించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా గాంధీజీకి నివాళులర్పించారు. సత్యం, అహింస, సామరస్యం, న్యాయం అనే గాంధీజీ సూత్రాలపై నిలబడటమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

### దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలు

గాంధీ జయంతిని పురస్కరించుకుని దిల్లీలోని కర్తవ్య భవన్-1 సమీపంలో నిర్వహించిన శ్రమదాన్ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా పాల్గొన్నారు. పరిసరాలను స్వయంగా పరిశుభ్రం చేశారు. గురుగ్రామ్‌లో హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ 'స్వచ్ఛ భారత్ అభియాన్'లో పాల్గొని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడలో 'స్వచ్ఛతా హి సేవా'లో భాగంగా 'స్వచ్ఛథాన్ 2026' నిర్వహించారు. ఒడిశాలోని పూరీలో పద్మశ్రీ సుదర్శన్ పట్నాయక్ శాండ్ ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు గాంధీ జయంతిని పురస్కరించుకుని ఇసుక యానిమేషన్ రూపొందించారు. ఈ కళాకృతిని సిద్ధం చేయడానికి సుమారు 30 నిమిషాలు పట్టిందని విద్యార్థులు తెలిపారు. జైపూర్‌లో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ గాంధీజీ, శాస్త్రికి నివాళులర్పించారు. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించారు. ఆయన జయంతిని భారత్‌లో గాంధీ జయంతిగా జరుపుకొంటారు. ఐక్యరాజ్యసమితి ఈ రోజును 'అంతర్జాతీయ అహింసా దినోత్సవం'గా గుర్తించింది. లాల్‌బహదూర్ శాస్త్రి 1904 అక్టోబర్ 2న ఉత్తర్‌ప్రదేశ్‌లోని మొఘల్‌సరాయ్‌లో జన్మించారు. 1964 నుంచి 1966 వరకు భారత ప్రధానమంత్రిగా సేవలందించారు.

## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

ఎస్ఐఆర్‌పై వివాదం వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితా సవరణ పూర్తైన ప్రాంతాలలో తొలగించిన, విస్మరించిన అర్హులైన కొత్త ఓటర్లను తక్షణమే ఓటరు జాబితాలో చేర్చేందుకు ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులను ఆదేశించింది. దీంతో తాజాగా సర్ ప్రక్రియలో తొలగించిన ఓట్లు మళ్లీ ఓటర్ల జాబితాలో చేరనున్నాయి. అలాగే కొత్తగా 18 ఏళ్లు నిండినవారు తొలిసారి ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం లభించనుంది. ఎస్ఐఆర్ ప్రక్రియపై దేశవ్యాప్త ఆందోళనలు, నిరసనల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం దిగొచ్చింది. చట్ట విరుద్ధంగా ఓట్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదులో అవకతవకలు జరిగాయంటూ సర్ ప్రక్రియను యువత, ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో వ్యతిరేకించడంతో ఈసీ గతంలో తీసుకున్న నిర్ణయాలను ఒక్కొక్కటిగా వెనక్కి తీసుకుంటోంది. ఇటీవల ఫారం-6 రూల్స్‌లో మార్పులు చేసింది.

## సీఈసీని తొలగించాలంటూ జంతర్ మంతర్ నిరసనలు



కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆప్, యూత్ కాంగ్రెస్, పలు స్టూడెంట్ యూనియన్‌లు శుక్రవారం జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టాయి. 'సేవ్ డెమొక్రసీ' పేరుతో చేపట్టిన ఈ ఆందోళనలకు దిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించినప్పటికీ, యూత్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వెనక్కు తగ్గలేదు. దీనితో జంతర్ మంతర్ వద్దకు చేరుకున్న ఆప్ నేతలు ఆతిశీని, సౌరభ్ భరద్వాజ్‌ను, సుమారు 150 మంది ఆప్?, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనితో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు, ఆందోళనకారుల మధ్య తోపులాట జరిగింది. వారిని అడ్డుకునేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ద్వారా అక్రమంగా ఓటర్లను పెద్ద ఎత్తున తొలగించారంటూ సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌పై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన సీఈసీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జంతర్ మంతర్ వద్ద యూత్ కాంగ్రెస్, ఆప్ కార్యకర్తలు నిరసనలు చేపట్టారు. దీనితో అనుమతి లేకుండా నిరసనలు చేస్తున్నారంటూ దిల్లీ ఆప్ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్, ఎమ్మెల్యే సంజీవ్ ఝాలను దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు జంతర్ మంతర్ వద్దకు వెళ్లకుండా ఆప్ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్‌ను నార్త్ అవెన్యూ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. తాము శాంతియుతంగా నిరసన తెలుపుతున్నప్పటికీ, తనను, ఝాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఆప్ నేత భరద్వాజ్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. తమను అరెస్టు చేసినప్పటికీ, ఆందోళనలు కొనసాగించేందుకు, జంతర్ మంతర్ వద్దకు చేరుకోవాలని ఆప్ పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులను ఆయన కోరారు. తమ నిరసనలకు అనుమతి లేదని పోలీసులు చెప్పారని, అయితే ప్రజాస్వామ్యంలో తన నిరసనలు చేయడానికి అనుమతి అవసరమా అని ఆయన ప్రశ్నించారు. "సుమారు వారం రోజుల క్రితమే తాము జంతర్ మంతర్ వద్ద నిరసనలకు అనుమతి కోరుతూ పోలీసులకు లేఖ ఇచ్చాం. అయినప్పటికీ వారు అనుమతి ఇవ్వలేదు. అందుకే మా ఆందోళనలను వ్యక్తం చేయడానికి, మా ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకుంటున్నాం" అని సౌరభ్ భరద్వాజ్ పేర్కొన్నారు. జంతర్ మంతర్ సమీపంలోని పలు మెట్రో స్టేషన్లను మూసివేశారని, అందువల్ల ప్రజలు సమీపంలో తెరచి ఉన్న మెట్రో స్టేషన్లలో ప్రయాణించాలని, వీలైతే నిరసన ప్రదేశానికి నడిచి వెళ్లాలని ఆయన కోరారు.

### ఇంటర్నెట్ సేవలు బంద్

ఆప్, విద్యార్థి సంఘాలు జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టనున్నట్లు ముందే ప్రకటించిన నేపథ్యంలో, శుక్రవారం పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు. దిల్లీలోని రాజీవ్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, జంతర్ మంతర్ సహా 12 స్టేషన్లలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను మూసివేశారు. అంతేకాదు జంతర్ మంతర్ పరిసరాల్లో ఇంటర్నెట్ సేవలు కూడా నిలిపివేశారు. జనపథ్, పటేల్ చౌక్, సెంట్రల్ సెక్రటేరియట్, బారాఖంబా, సేవ్ తీర్థ్, మండి హౌస్, లోక్ కల్యాణ్ మార్గ్, ఐఎన్ఏ, చావ్రి బజార్, రామకృష్ణ ఆశ్రమ్ మార్గ్, దిల్లీ స్టేషన్లను తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు మూసివేస్తున్నట్లు డీఎంఆర్సీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. అయితే రాజీవ్‌చౌక్, మండి హౌస్, దిల్లీ, సెంట్రల్ సెక్రటేరియట్ స్టేషన్లలో ఇంటర్‌ఛేంజ్ సౌకర్యం ఉందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఆప్, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ యూత్ కాంగ్రెస్ జంతర్ మంతర్ వద్ద నిరసనలు చేపట్టాయి. అయితే ఈ నిరసనలకు ముందుగా పోలీసులు అనుమతి నిరాకరించారు. సున్నితమైన ప్రదేశాల్లో కేంద్ర సాయుధ బలగాలను మోహరించారు. రాకపోకలను నియంత్రించడానికి, అనధికారిక సమావేశాలను నిరోధించడానికి బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## ప్రపంచానికి భారత ఆధ్యాత్మిక జ్ఞానం పరిష్కారం చూపుతుంది: మోహన్ భగవత్



భారతదేశంలో ధర్మం, దేశం వేర్వేరు కావని, ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లకు భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానమే పరిష్కారం చూపగలదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్ సంఘచాలక్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన అఖిల భారత విహార్ సేవా గ్రూప్ 14వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా భగవత్ మాట్లాడుతూ, "మన దేశం, ధర్మం పరస్పర భిన్నమైనవి కావు. దేశానికి ధర్మమే ప్రాణాధారం, ధర్మమే దేశాన్ని సుస్థిరపరుస్తుంది. ఈ రెండూ ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నాయి" అని స్పష్టం చేశారు. నేడు ప్రపంచం అభివృద్ధి-పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత స్వేచ్ఛ-కుటుంబ వ్యవస్థ, మత విశ్వాసం-సంఘర్షణ వంటి అనేక వైరుధ్యాలతో సతమతమవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రపంచం ప్రస్తుతం అస్తవ్యస్తంగా ఉంది. ఏ ఆనందమూ పరిపూర్ణంగా లభించడం లేదు. ఎక్కడా సమతుల్యత కనిపించడం లేదు, అతివాదం పెచ్చరిల్లుతోంది" అని ఆయన విశ్లేషించారు. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితులకు పరిష్కారం కోసం ప్రపంచం భారతదేశం వైపు ఆశగా చూస్తోందని భగవత్ అన్నారు. "ఈ సమస్యల నుంచి గట్టెక్కించే మార్గం భారత్ నుంచే వస్తుందని ప్రపంచ దేశాలకు తెలుసు" అని ఆయన వ్యాఖ్యానించారు. వేదాలు, ఉపనిషత్తులు, రామాయణం భారతాలు, భగవద్గీతతో పాటు జైన ఆగమాలు, త్రిపిటకాలు, గురు గ్రంథ్ సాహిబ్ వంటి అత్యున్నత జ్ఞాన సంపద మన దేశానికి ఉందని గుర్తుచేశారు. ఈ జ్ఞానాన్ని పుణికిపుచ్చుకున్న వారిని, వారి సంప్రదాయాలను కాపాడటం కేవలం ఒక మతపరమైన బాధ్యత మాత్రమే కాదని, అది సమస్త మానవాళికి చేసే సేవ అని కొనియాడారు. "మీరు కేవలం ఒకరి ప్రాణాన్ని కాపాడటం లేదు, మొత్తం మానవజాతి సురక్షిత భవిష్యత్తును రక్షిస్తున్నారు" అని భగవత్ ఉద్ఘాటించారు.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై నిర్మాణ పనులు

# రహదారులపైనే సగం గడిచిపోతున్న 'లాంగ్ వీకెండ్'!

వారాంతపు రోజులు, వరుస సెలవులు వచ్చినప్పుడు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. వాహనాల రద్దీ పెరగడంతో పాటు హైవేపై బ్లాక్‌స్పాట్లలో అండర్‌పాస్ వంతెనలు, సర్వీసు రోడ్ల నిర్మాణాల్లో జరుగుతున్న జాప్యమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. యాదాద్రి-భువనగిరి జిల్లా దండుమల్కాపురం పరిధిలో గుంతలుగా మారిన టోల్ రోడ్డును పూర్తిగా తొలగించి కొత్తగా తారు వేస్తున్నారు. ఇక్కడ రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోతున్నాయి. శుక్రవారం గాంధీ జయంతి, శని, ఆదివారాలు సెలవు కావడంతో గురువారం సాయంత్రం నుంచే భాగ్యనగర వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు. వాహనాలను సర్వీస్ రోడ్డు మీదుగా పంపించడం, వాహనాలు అకస్మాత్తుగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ తరచూ కిలోమీటర్ల పొడవున నిలిచిపోతుంది.



**కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు**

హైదరాబాద్ – విజయవాడ హైవేపై గురువారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. వరుసగా మూడు రోజులు సెలవుల నేపథ్యంలో ప్రజలు సొంతూళ్లకు ప్రయాణమవగా, హైవే వెంట రోడ్డు పనులు జరుగుతుండటంతో రద్దీ పెరిగింది. చౌటుప్పల్ మండల పరిధిలోని తూప్రాన్ పేట – కొయ్యలగూడెం మధ్య భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో ఆ ప్రాంతంలో ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ నెమ్మదిగా ముందుకు కదిలింది.

**ఒకే రోడ్డుపై ఎదురెదురుగా వాహనాలు**

తూప్రాన్‌పేట నుంచి బొర్రలగూడెం వరకు నేషనల్ హైవేపై తారు వేసే పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి విజయవాడ ప్రయాణించే వాహనాలు హైదరాబాద్ వైపు ప్రయాణించే రోడ్డులోనే మళ్లించారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలంగా మారింది. ఈ రహదారిపై రోజుకు దాదాపుగా 40 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. విజయవాడ వైపు వెళ్లే రహదారిపై నిర్మాణ పనులు జరుగుతుండటంతో అటువైపు వెళ్లే 20 వేల వాహనాలను దారి మళ్లించడంతో రద్దీ ఏర్పడింది.

**వీలైనంత వేగంగా పరిష్కరించాలి**

హైదరాబాద్ వైపు వెళ్లే రోడ్డు పైనే తాత్కాలిక బారికేడ్లను ఏర్పాటు చేసి విజయవాడ వైపునకు కూడా ఎదురెదురుగా వాహనాలను నడిపిస్తున్నారు. ఈ రోడ్డు సరిపోకపోవడంతో తూప్రాన్‌పేట నుంచి బొర్రలగూడెం వరకు నాలుగు కిలోమీటర్ల దూరం ప్రయాణించేందుకు గంటన్నరకు పైగా సమయం పడుతోంది. చౌటుప్పల్ పట్టణంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండడంతో ఇక్కడ సైతం ట్రాఫిక్ రద్దీ కొనసాగుతోంది. నిర్మాణ పనులు వేగవంతం చేసి ట్రాఫిక్ సమస్యను వీలైనంత వేగంగా పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

# రతనాల సీమగా రాయలసీమ

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రానికి ఏది కావాలని కోరినా అన్నింటికీ నిర్మలా సీతారామన్ డబ్బులు ఇస్తున్నారు. విశాఖ ఉక్కుకు డబ్బులిచ్చి నిలబెట్టిన వ్యక్తి నిర్మలా సీతారామన్. రాయలసీమ కరువు సీమ కాదు.. సిరుల సీమ అనంత్ అంబానీ పారిశ్రామికవేత్తనే కాదు.. ప్రకతి ప్రేమికుడు. తిరుమల శ్రీవారిపై ప్రేమతో ఎలక్ట్రిక్ బస్సులు ఇచ్చారు అని అన్నారు. రాయలసీమ పండించిన పండ్ల ఉత్పత్తులను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రిలయెన్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ అనంత్ అంబానీకి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలన్న గాంధీజీ మాటల్ని నిజం చేస్తూ రాయలసీమలో చారిత్రక కార్యక్రమం ప్రారంభించుంటున్నాం. రైతుల ఆదాయం పెరిగి రాయలసీమ రైతులకు ప్రయోజనం కలుగుతుంది. సీమ దశాదిశా మార్చే గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ ప్రపంచానికే ఫ్రూట్ బౌల్ గా మారుతుంది. కేంద్ర సహకారంతో రూ.40 వేల కోట్లు, ప్రైవేటు పెట్టుబడులు రూ.60 వేల కోట్ల వ్యయం చేసేలా ప్రణాళికలు. ఉమ్మడి ప్రకాశం సహా రాయలసీమలోని మొత్తం 10 జిల్లాల్లో 5,860 గ్రామాలు 201 క్లస్టర్లుగా అభివద్ధి చేస్తున్నాం. 6 లక్షల ఎకరాల్లో అదనంగా ఉద్యాన సాగు విస్తరించేలా కార్యక్రమం చేపడుతున్నాం. ప్రాథమిక రంగం వద్ధిలో ఉద్యాన రంగానిదే కీలకమైన పాత్ర. లక్షన్నర కోట్ల మేర జీవీఏ వచ్చింది. రిలయన్స్ ఈడీ అనంత్ అంబానీ వంతారా ద్వారా జంతుప్రేమికుడిగా సేవలు అందిస్తున్నారు. తిరుమల శ్రీవారిపై భక్తితో ఈవీ బస్సులు కూడా అనంత్ అంబానీ సమకూర్చారు. సీడ్ టు షిప్మెంట్ సహా అగ్రిటెక్ లాజిస్టెక్స్, అగ్రి ఇన్ ఫ్రా లాంటి విధానాల ద్వారా రైతులకు సహకారం అందిస్తాం అని సీఎం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




**రైతుల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు**

**-- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్**

రైతుల అవసరాలకు అనుగుణంగా ఆలోచన చేసి కేంద్రం వివిధ పథకాలు అమలు చేస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా మదనపల్లెలో గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ అంకురార్పణ, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. స్వదేశీ--స్వరాజ్యం అన్న గాంధీజి, జై జవాన్-- జైకిసాన్ అన్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని రాయలసీమలో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కతం అవుతోంది. రైతుల గురించి ఆ మహనీయులు ఆలోచన చేశారు. అటల్ బిహారీ వాజ్ పేయి లాంటి నేతలు బాటలు వేశారు. అదే కోవలో ప్రధాని మోదీ కూడా కిసాన్ సమ్మాన్ నిధి, ఎరువుల కొరత లేకుండా చూస్తున్నారు. యుద్ధ సంక్షోభం ఉన్నా ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. యూరియా బస్తా ధర అంతర్జాతీయంగా రూ.3వేలు ఖర్చు అవుతోంది. కానీ కేవలం రూ.3 వందలకే రైతులకు అందిస్తున్నాం. ప్రతీ బస్తాకూ కేంద్రం రూ.2700 సబ్సీడీని భరిస్తోంది. వాతావరణాన్ని తట్టుకునేలా కొత్త వంగడాలు కూడా తీసుకువచ్చాం. గోబర్ధన్ విధానం ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తి చేసే వ్యవస్థను, పీఎం కుసుమ్ యోజన ద్వారా సోలార్ పంపుసెట్లు ఇస్తున్నాం. రైతులకు పంట నష్టం రాకుండా కిసాన్ ఇన్సూరెన్స్ స్కీమ్ కూడా ప్రధాని మోదీ అమలు చేస్తున్నారు. ఆక్వా రైతులకు, పశువుల పెంపకానికి కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పథకాలు అందిస్తున్నాం. ఏపీలోని పది జిల్లాలు ప్రపంచ ఉద్యాన కేంద్రంగా మార్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కషి చేస్తున్నాయి. నేను ఆంధ్రప్రదేశ్ కు కోడలిని, ఆడబిడ్డను కాదు. రాష్ట్రం గురించి నాకు ప్రేమ ఉంది. గుజరాత్ నుంచి వచ్చిన అనంత్ అంబానీ ఆంధ్రప్రదేశ్ బిడ్డగా నన్ను స్వీకరించాలని వినయంగా కోరారు. సీఎం చంద్రబాబు కూడా ఆయన్ను ఏపీ బిడ్డగా వ్యవహరిస్తూ మాట్లాడారు నాకు చాలా అనందం వేసిందని ఆమె పేర్కొన్నారు.

**రూ.1 లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా రాయలసీమ**

**-- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.1 లక్ష కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా మార్పు చేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వెల్లడించారు. అన్నమయ్య జిల్లా-- మదనపల్లెలో అంతర్జాతీయ ఉద్యాన కేంద్రం, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ శంకుస్థాపన అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. గతంలో రాయలసీమ ప్రాంతంలో ఫ్యాక్షన్‌కక్షల్లో పచ్చని చెట్లను సైతం నరికేసిన పరిస్థితి. ఇప్పటి వరకూ యాపిల్ అంటే కాశ్మీర్ అనే జ్ఞప్తికి వచ్చేది. అలాంటి పరిస్థితి నుంచి ఇప్పుడు రాయలసీమలోనూ యాపిల్స్ పండిస్తున్న రైతుల కషి, పట్టుదల అనిర్వచనీయం. రూ.1 లక్ష కోట్లతో రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. పల్లెపండుగ 3.0 ద్వారా పెద్ద ఎత్తున గ్రామీణ ప్రాంతాల్లో పనులు చేపట్టాం. ప్రాజెక్టు జలధార ద్వారా జల సంరక్షణకు చర్యలు చేపట్టాం. రాయలసీమలో భూగర్భ జలాలు 3 మీటర్ల మేర సగటున పెరిగాయి. ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ఉద్యాన పంటల సాగుకు అనుకూలమైన వాతావరణ ఏర్పడింది. మామిడి, దానిమ్మ, అరటి, అవకాడో, స్వీట్ యాపిల్, బెర్రీస్ లాంటి వివిధ పంటలను సాగు చేసి ఎగుమతి చేసేలా ఈ కేంద్రం పనిచేస్తుంది. రూ.40 వేల కోట్ల ప్రభుత్వ వ్యయం, రూ.60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులతో 201 క్లస్టర్లలో ఈ ప్రణాళిక అమలు అవుతుంది. ఉమ్మడి ప్రకాశం, రాయలసీమలోని మొత్తం 10 జిల్లాల్లో ఉద్యాన హబ్ ను తయారు చేసేలా సాగునీరు, రహదారులు లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. పొలానికి నీరుండాలి, మార్కెట్ కు రోడ్డు ఉండాలి, ప్రాసెసింగ్ జరగాలి, అందుకే ఫుడ్ ప్రాసెసింగ్ సహా మార్కెట్ ఇంటెలిజెన్స్ పై రైతులకు సహకారం అందించేలా ఈ ప్రణాళిక రూపొందిందని అన్నారు.

# విధులకు డుమ్మా - 70 మంది వైద్యులపై వేటు

ప్రభుత్వ వైద్య వృత్తిని కేవలం హోదా కోసం వాడుకుంటూ, క్షేత్రస్థాయిలో విధులకు మాత్రం సుదీర్ఘకాలంగా గైర్హాజరవుతున్న ప్రైవేట్ ప్రాక్టీస్ వైద్యులపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా, ఏళ్ల తరబడి విధులకు ముఖం చాటేసిన 70 మంది వైద్యులపై ఏపీ ప్రభుత్వం ఉద్వాసన పలికింది. వీరేకాక వివిధ దశల్లో మరో 193 మంది పైనా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. వైద్యుల గైర్హాజరును ఉపేక్షించవద్దని అధికారులకు మంత్రి సత్యకుమార్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. డీఎంఈ, డీఎస్‌హెచ్‌ఎస్‌లు తమ నివేదికను మంత్రికి అందజేశారు. దీంతో సుదీర్ఘకాలంగా అనధికారికంగా గైర్హాజరవుతున్న వైద్యులపై ప్రభుత్వం వేటు వేసింది. ఏడాదికి పైగా అనధికారికంగా విధులకు గైర్హాజరైన సివిల్ అసిస్టెంట్ సర్జన్ హోదా కలిగిన 70 మందిని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (డీఎస్?హెచ్) శాఖా పరంగా విధుల నుంచి తొలగించింది. వీరిలో గైనకాలజిస్టులు, ఈఎన్‌టీ, జనరల్ మెడిసిన్ తదితర కీలక స్పెషాలిటీ వైద్యులు ఉన్నారు.

**193 మందిపై చర్యలకు ఆదేశాలు**

ఏపీసీఎస్ రూల్స్-1991, రూల్ నంబర్ 20 ప్రకారం వీరికి సంజాయిషీ నోటీసులు జారీ చేసి, అన్ని నిబంధనలను పరిశీలించిన తర్వాతే ఈ తుది నిర్ణయం తీసుకున్నట్లు డీఎస్‌హెచ్ చక్రధర్ బాబు తెలిపారు. డీఎస్?హెచ్ పరిధిలోనే మరో 193 మంది గైర్హాజరీ వైద్యులపై కూడా నోటీసులు జారీ చేసి తదుపరి విచారణ కొనసాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం కొంతమంది విధుల్లో చేరేందుకు ముందుకొస్తే ఇంక్రిమెంట్లలో కోత వంటి క్రమశిక్షణా చర్యలు విధిస్తున్నారు.

**ఉపేక్షించేది లేదని అధికారులకు మంత్రి దేశాలు**

గతేడాది మే నెలలోనే డీఎంఈ పరిధిలో 51 మంది వైద్యులను తొలగించింది. వైద్యులు ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరినప్పటికీ, సొంత ప్రైవేట్ ప్రాక్టీస్‌పై ఉన్నందున కేటాయించిన పోస్టింగ్‌లు నచ్చక, వ్యక్తిగత కారణాలరీత్యా విధులకు క్రమం తప్పకుండా దూరంగా ఉంటున్నట్లు అధికారులు గుర్తించారు. గైర్హాజరీ వైద్యుల వ్యవహారంలో ఎట్టి



పరిస్థితుల్లోనూ ఉదాసీనత ప్రదర్శించవద్దని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ హెచ్?ఓడీలను ఆదేశించారు. గైర్హాజరీలో ఉన్నవారిని తొలగించే ప్రక్రియను గరిష్టంగా 3 నెలల్లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తొలగించిన పోస్టులను వెంటనే 'జీరో వేకెన్సీ పాలసీ' కింద భర్తీ చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలోని అన్ని హెచ్‌ఓడీ కార్యాలయాలను (డీఎస్‌హెచ్, డీఎంఈ, ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ, ఆయుష్, డ్రగ్ కంట్రోల్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మొదలైనవి) సమగ్రంగా పరిశీంచగా మొత్తం 493 మంది వైద్యులు, సిబ్బంది విధులకు దూరంగా ఉన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రక్షాళన చర్య వైద్య వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

## గోదావరి నిలయం వృద్ధాశ్రమములో

**కీర్తిశేషులు జొన్నల వెంకటరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదానం**



**పోలవరం మీ వార్త అక్టోబర్ 2** పోలవరం గోదావరి ఓల్డ్ ఏజ్ హోమ్ మహాత్మా గాంధీ వృద్ధాశ్రమంలో కీర్తిశేషులు జొన్నల వెంకటరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అల్లుడు శ పాదం ప్రసాద్ కుమార్తె మంగదేవి మనవడు పాదం హేమహరి ఆశ్రమ వాసులకు అన్నదాన సమారాధన కార్యక్రమము నిర్వహించారు. ఆశ్రమవాసుల తరపున కీర్తిశేషులు జొన్నల వెంకటరావు పవిత్ర ఆత్మ శాంతి కై భగవంతుని ప్రార్థిస్తూ, దాతలకు మా ధన్యవాదములు తెలుపుకొనుచున్నాము.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**టి. నరసాపురం, అక్టోబర్ 2 ( మీ వార్త విలేఖరి )**టి నరసాపురం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సొసైటీ పిఏసిఎస్ చైర్మన్ జోనుబోయిన సోంబాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గాంధీ సేవలు అయన అనుసరించిన శాంతి అహింస మార్గాల గురించి వివరించారు.

గాంధీ బొమ్మ సెంటర్‌లోని మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కూటమి నాయకులు మాట్లాడుతూ అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్ముని సిద్ధాంతాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. సత్యం, అహింస, స్వచ్ఛత అనే గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు..

ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు యస్.డి. నాసర్ పాషా, కొరివి నాగేశ్వరరావు, పింగుల మధు,కూటమి నాయకులు కిలారు సాంబశివరావు, కొరివి శ్రీకాంత్, మోదుగు రామారావు, భూక్యా వేణుగోపాల్, పబ్బు జయరాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తాటిగడప జయరాజు అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## గ్రామ హెల్త్ క్లినిక్‌లకు శంకుస్థాపన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు





**తిరువూరు అక్టోబర్ 2 (మీ వార్తా ప్రతినిధి)** విస్సన్నపేట మండలం గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాల్లో భాగంగా చంద్రుపట్ల, నరసాపురం గ్రామాల్లో గ్రామ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి గౌరవ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన గౌరవ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కి గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు ప్రాథమిక వైద్యం, ఆరోగ్య పరీక్షలు, అవసరమైన మందులు, ఆరోగ్య అవగాహన వంటి సేవలు స్థానికంగానే అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్యం కోసం ఉన్నత స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసే విధానం ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం కలగనుందని పేర్కొన్నారు. బి ప్రజల ఆరోగ్యం -- కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులతో పాటు వైద్య సదుపాయాలను కూడా బలోపేతం చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, మహిళలు, యువత, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రంగా ఉండాలంటే సామాజిక బాధ్యత రావాలి

-మొదటిపేజీ తరువాయి

మున్సిపాలిటీలు, స్వచ్ఛ గ్రామ పంచాయితీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, బస్టాండ్లు, పరిశ్రమల్ని కూడా స్వచ్ఛతపై ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. ఇంకా పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను కూడా గుర్తిస్తున్నామని సీఎం అన్నారు.

**పరిశుభ్రంగా ఉండాలంటే సామాజిక బాధ్యత రావాలి**

అక్టోబరు 2వ తేదీన స్వచ్ఛతా ఉద్యమంలో అవార్డులు పొందిన వారికి సీఎం అభినందనలు తెలిపారు. అలానే దేశవ్యాప్తంగా 12 వేల మంది క్రీడాకారులు, రన్నర్లు స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి సంఘీభావం తెలియచేయటం అభినందనీయమని అన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా పాఠశాల, ఆస్పత్రి, పార్కు లాంటివి పరిశుభ్రంగా ఉండాలంటే సామాజిక బాధ్యత రావాలని సూచించారు. స్వచ్ఛత అంటే కేవలం రోడ్లు మాత్రమే బాగుండటం కాకుండా వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యం, ఆలోచన కూడా స్వచ్ఛంగా ఉండాలని చెప్పారు. వ్యర్థాలను ఎరువులుగా, బయోగ్యాస్?గా తయారు చేసి సర్క్యులర్ ఎకానమీ దిశగా రాష్ట్రాన్ని తీసుకెళ్తున్నామని సీఎం వెల్లడించారు.

కొత్తగా చెత్త పేరుకుపోకుండా ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్?మెంట్? కేంద్రాలు ఏర్పాటు చేశామని మ్యాజిక్ డ్రెయిన్లు, సోక్ పిట్స్, కంపోస్ట్ పిట్స్ లాంటివి వినూత్న విధానాలు ఏర్పాటు చేస్తున్నామని సీఎం అన్నారు. మన ఆరోగ్యం కోసం మనమే

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్యే ఆనందరావుకు ఏపీయూడబ్ల్యూజే వినతి

**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్, 2** అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం: జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించి, వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుకు ఏపీయూడబ్ల్యూజే నాయకులు వినతిపత్రం అందజేశారు. తొలుత గడియార స్తంభం సెంటర్లోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2ను దేశవ్యాప్తంగా కోర్కెల దినంగా పాటించాలని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. కోనసీమ జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు మండేలా నాగవెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆనందరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. దేశంలో మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, మీడియా సంస్థలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించడంతో పాటు మీడియా ఉద్యోగుల కోసం నూతన వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్టులకు ప్రమాద బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్‌ను తిరిగి ప్రారంభించాలని కోరారు.



కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ఉద్యోగ విరమణ చేసిన సీనియర్ పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో అమలులో ఉన్న 50 శాతం రైలు ప్రయాణ రాయితీని పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ఆనందరావు హామీ ఇచ్చినట్లు ఏపీయూడబ్ల్యూజే నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ నాయకులు పరసా సుబ్బారావు, కోశాధికారి మీర్జా వఫా అబ్బాస్, దొమ్మేటి వెంకట్, ఆసు భరత్, రంకిరెడ్డి కృష్ణ, పిల్లి శేఖర్, పిండి శేషు, చవ్వకుల నాని, దుర్గాప్రసాద్, ఆకుల రవితేజ, చైతన్య, సతీష్, వెంకన్న, విజయ్ ఆంటోనీ తదితర ఏపీయూడబ్ల్యూజే సభ్యులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**పోలవరం మీ వార్త అక్టోబర్ 2** పోలవరం మండలం పెద్ద రామాలయం వద్ద మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గాంధీజీ సేవలను స్మరించుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సత్యం, అహింస మార్గంలో గాంధీజీ చేసిన సేవలను నాయకులు కొనియాడారు.

సమాజంలో శాంతి, ఐక్యత కోసం గాంధీజీ ఆశయాలను పాటించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు పెరుమాళ్ల నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

అప్పన ప్రసాద్, నారాయణబాబు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పెరుమాళ్ల సూర్యనారాయణ హాజరయ్యారు.

చోడిశెట్టి గోపి, చెక్క గోపి, దుర్గారావు, మద్దు గంగా కరిబండి నాగరాజు, కొలమూరి సుబ్రహ్మణ్యం, బోరగం వెంకటలక్ష్మి శైలేష్ మద్దు. నాగేష్ మద్దు. శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య ప్రముఖులు, స్థానికులు పాల్గొని గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు.



# బంజారా బజరంగి భేరి ఆధ్వర్యంలో మహాత్మ గాంధీజీ జయంతి వేడుకలు

**టి. నరసాపురం, అక్టోబర్ 2 (మీ వార్త విలేఖరి )** బంజారా భజరంగి బేరి కమిటీ ఆధ్వర్యంలో, కృష్ణాపురం తండలో జాతిపిత మహాత్మా గాంధీజీ 157వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కమిటీ నాయకులు. మండల కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి, భూక్యా రామకృష్ణ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ, 1869, అక్టోబర్,2న గుజరాత్ లోని, ఫోర్ బంధర్ లో జన్మించారు. ఆయన పూర్తి పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ మనమందరం ఆయనను ప్రేమగా బాపూజీ అని పిలుచుకుంటాం ప్రపంచవ్యాప్తంగా శాంతిని చాటి చెప్పిన మహనీయుడు. అన్ని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి. భూక్యా వేణుగోపాల్ మాట్లాడుతూ. గాంధీజీ కేవలం ఒక వ్యక్తి కాదు. ఒక గొప్ప ఆలోచన విధానం ఆయన చూపిన శాంతి క్రమశిక్షణ సత్యమార్గాలను మన జీవితంలో ఆచరించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి,అన్ని అభిప్రాయపడ్డారు మండల విద్యార్థి విభాగం కన్వీనర్. జరబల, కిషోర్ మాట్లాడుతూ, ఏ ఆయుధాన్ని ఉపయోగించకుండా. కేవలం శాంతియుత మార్గంలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని మన దేశం నుండి వెళ్లగొట్టవచ్చని ఆయన నిరూపించారు. ఉప్పు సత్యాగ్రహం ( దండి మార్చ్ ). సహాయ నిరకరణ ఉద్యోగం క్విట్ ఇండియా ఉద్యమం వంటి ఎన్నో ఉద్యరాలకు ఆయన నాయకత్వం వహించారు. అని తెలియజేశారు. సోషల్ మీడియా మండల విభాగం కన్వీనర్. లావుడియా నాగేంద్ర మాట్లాడుతూ. బ్రిటీష్ క్రూరమైన పాలన నుండి, మన భారతదేశానికి, స్వాతంత్రం తీసుకురావడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారు. ఆయన ఆయుధాలు పట్టి యుద్ధం చేయలేదు కేవలం సత్యం మరియు అహింస అనే రెండు సూత్రాలతోనే తెల్లవారి గుండెల్లో వణుకు పుట్టించారు. గాంధీజీ జీవితం మన అందరికీ ఒక తెరిచిన పుస్తకం లాంటిది. మన దేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటూ. సత్యం మరియు శాంతి మార్గంలో, నడవడానికి మనమందరం ప్రతిజ్ఞ చేద్దాం. అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో. గ్రామ కమిటీ అధ్యక్షులు. జరబల. చందా నాయక్. జిల్లా నాయకులు. జరబల, యుగంధర్. కార్మిక విభాగం కో కన్వీనర్. లావుడియా దుర్గారావు. లావుడియా నాని. జరబల, బాలాజీ. హాసవత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# అమలాపురం లో ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**అమలాపురం,మీ వార్త ప్రతినిధి, అక్టోబర్,** 2 అమలాపురం పట్టణం ఈదరపల్లిలోని నాయీ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న మాజీ ప్రధాని, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద శుక్రవారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమలాపురం పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు పావులూరు వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ, లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నిరాడంబరత, నిజాయితీ, క్రమశిక్షణకు శాస్త్రి నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. సాధారణ కుటుంబం నుంచి ఎదిగి దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి, తన పాలనలో ప్రజా సంక్షేమం, దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. "జై జవాన్.. జై కిసాన్" అనే నినాదంతో దేశ రక్షణలో సైనికుల పాత్రతో పాటు దేశ ఆహార భద్రతలో రైతుల ప్రాధాన్యతను శాస్త్రి దేశ ప్రజలకు చాటిచెప్పారని అన్నారు. దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి, దేశ ఐక్యతను బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. శాస్త్రి వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని నల్లా పవన్ కుమార్ అన్నారు. పదవులు, అధికారాలకు కాకుండా దేశ సేవకు ప్రాధాన్యత ఇవ్వడం, వ్యక్తిగత జీవితంలోనూ అత్యంత నిరాడంబరంగా జీవించడం ఆయన ప్రత్యేకత అని తెలిపారు. యువత ఆయన జీవిత చరిత్రను తెలుసుకుని దేశ సేవ, సమాజ సేవ పట్ల స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, జిల్లా అధికార ప్రతినిధి అరిగెల నాని, రాష్ట్ర ఆక్వా కల్చరల్ సెల్ కన్వీనర్ గోకరకొండ గంగన్న స్వామి, ఇళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం, కొత్త పట్టిసీమలో గ్రామసభలో అభివృద్ధి అంశాలపై చర్చ...

### ఎంపీడీవో జి మణికుమారి

**పోలవరం మీ వార్త అక్టోబర్** పోలవరం మండలం పోలవరం, కొత్త పట్టిసీమ గ్రామాల్లో ఎంపీడీవో మణికుమారి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా గాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామసభలో గ్రామ అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మణికుమారి మాట్లాడుతూ... గ్రామాల్లో ప్రజలకు అవసరమైన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు గ్రామసభల్లో చురుగ్గా పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం వి బి జి రాంజీ పనుల గురించి ఏపీవో వెంకటేశ్వర గ్రామసభలో వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ (బాబు) పోలవరం ఎస్ ఐపి. అప్పారావు సొసైటీ అధ్యక్షులు కొణతాల ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్,టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు పోతుల శ్రీను, సొసైటీ డైరెక్టర్ ఎదురేసి వీర వెంకట సత్యనారాయణ అనిశెట్టి రాదయ్య బండి బాబీ నల్ల రాంబాబు బెజవాడ గోపి, కూటమి నాయకులు స్వర్ణ వార్డు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వారి కుటుంబాలకు ఆర్థిక అండగా కూటమి ప్రభుత్వం

### కృత్తివెన్ను సీనియర్ తెలుగుదేశం నాయకులు పిన్నింటి రత్తయ్య

**కృత్తివెన్ను అక్టోబర్ 1 (మీ వార్త ప్రతినిధి)** ఈరోజు కృత్తివెన్ను మండలం యండపల్లి మరియు గాంధి నగర్ గ్రామాల లో పెన్షన్ పంపిణి కార్యక్రంలో పాల్గనటం జరిగింది "ప్రతి ఇంటిలో పెద్దకొడుకుగా ఉంటానని మాట ఇచ్చి మన చంద్రన్న" , అవ్వా తాతలుకు ,వృద్ధాప్యం, వితంతువులకు,వికలాంగులకు, డయలాసిస్ పేషెంట్లకు, ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందుల ఉన్న పేదల సంక్షేమాన్ని అమలు చేయడమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం ,గౌరవ శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారి ఆదేశానుసారం ఎన్ టి ఆర్ భరోసా పెన్ష న్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య , స్వర్ణ గ్రామ యండపల్లి సిబ్బంది బత్తుల పూర్ణ ,గుమ్మళ్ళ రఘు,పిన్నెంటి గంగరాజు,ప్రత్తి రాము,ఈమన రాంబాబు,పిన్నెంటి రమేష్ ,సుంకర సాయి,జన్యావుల లక్ష్మీపతి, మరియు కూటమి నాయకులు పెన్షన్ దారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణ సంఘ భవనానికి స్థలం కేటాయింపు...

### ఆలమూరులో శ్రీకృష్ణుని ఆలయం సమీపంలో స్థలం...

### ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు కృతజ్ఞతలు...

**ఆలమూరు, అక్టోబర్ 2(మీ వార్త ప్రతినిధి )** ఆలమూరు మండల సూర్య గాయత్రి బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి మండల కేంద్రమైన ఆలమూరులో శ్రీకృష్ణుని ఆలయం సమీపంలో స్థలం కేటాయింపు జరిగింది. సంఘ అభివృద్ధికి భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావును సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కొత్తపేట జనసేన పార్టీ ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్‌ను, ఆలమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈదల సత్తిబాబును, కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు జరగడంతో బ్రాహ్మణ సంఘ సభ్యులకు శాశ్వత వేదిక అందుబాటులోకి రానుందని వారు తెలిపారు. భవిష్యత్తులో సంఘ సమావేశాలు, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను భవనంలో నిర్వహించుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సంఘ అభివృద్ధికి స్థలం కేటాయించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు, సహకరించిన కూటమి నాయకులకు సంఘ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సూర్య గాయత్రి ఆలమూరు మండల బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# విలువలను ఆచరణలో చూపిన మహనీయులు గాంధీజీ



**ఆలమూరు, అక్టోబర్ 2(మీ వార్త ప్రతినిధి )** మహాత్మా గాంధీ సూపిన అహింస మార్గమే మనకు పెద్ద మార్గదర్శకమని మడికి గ్రామ టిడిపి అధ్యక్షుడు దొండపాటి సుబ్బరాజు, మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు చెల్లబోయిన శ్రీనివాసు, పంపన అంజిబాబు అన్నారు. మహాత్మా గాంధీ175వ జయంతి పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో వక్తలు మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి వంటి విలువలను కేవలం బోధించడమే కాకుండా స్వయంగా తన జీవితంలో ఆచరించి చూపిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. స్వరాజ్యం కోసం ఆయన చేపట్టిన సత్యాగ్రహం, అహింసా ఉద్యమం ప్రపంచానికి ప్రేరణగా నిలిచిందన్నారు. బాపూజీ చూపిన విలువలు, ఆచరణీయత ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తాయని వివరించారు. అటువంటి మహనీయులు పాటించిన వాటిలో ఒక్కటైన ఆచరణలో చూపినా మన జీవితం ధన్యం అయినట్లే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి కృష్ణ, ఈదల రమేష్, మల్యాల సత్యనారాయణ (బాబి), సూరంపూడి పట్టాభి రామయ్య, యు గిరీశం, మామిడిశెట్టి ఏడుకొండలు, గుత్తుల శ్రీనివాసు, యు రాజు, పంచాయితీ కార్యదర్శి బి వెంకటరత్నం, మూడు సచివాలయాల సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, యానిమేటర్లు పాల్గొన్నారు.

# నార్లవరం గ్రామస్తులకు ఇళ్ల పట్టాల (ఆప్షన్--2) పంపిణీ

**వేలేరుపాడు అక్టోబర్ 02 (మి వార్తా ప్రతినిధి)** వేలేరుపాడు తహసీల్దార్ కార్యాలయంలో నార్లవరం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు వేలేరుపాడు తహసీల్దార్ కార్యాలయంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఇళ్ల పట్టాల (ఆప్షన్--2) అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోటిపల్లి ముత్యాలరావు, రామారావు, కురిమెళ్ల కృష్ణ, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్, బద్దుల శివరామ్, కుడియం భాను, సాంబశివ, కౌశిక్, అల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## చేగొండపల్లి ఆశ్రమ పాఠశాలకు 'స్వచ్ఛ ఆంధ్ర' జిల్లా అవార్డు

కలెక్టర్ వెట్రి సెల్వి చేతుల మీదుగా హెచ్ఎం రామదాసు అవార్డు అందుకున్నారు.




**పోలవరం మీ వార్త అక్టోబర్ 2** పోలవరం మండలం చేగొండపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలకు జిల్లాస్థాయి గుర్తింపు లభించింది. పాఠశాల హాస్టల్‌కు 'స్వచ్ఛ హాస్టల్' విభాగంలో స్వచ్ఛ ఆంధ్ర పురస్కారం దక్కింది. శుక్రవారం కలెక్టర్ వెట్రి సెల్వి చేతుల మీదుగా హెచ్ఎం రామదాసు అవార్డు అందుకున్నారు. పరిశుభ్రత ప్రమాణాల నిర్వహణలో హాస్టల్ ప్రత్యేకత చాటుకుంది.హాస్టల్‌లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు చేపట్టారు. వార్డెన్ భీమరాజు, పాఠశాల సిబ్బంది సమష్టి కృషితో ఈ ఘనత సాధ్యమైందని హెచ్ఎం తెలిపారు.అవార్డు పాఠశాల సిబ్బంది, విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.ఇదే స్ఫూర్తితో పాఠశాలలో పరిశుభ్రత, మెరుగైన వసతులపై మరింత దృష్టి పెడతామని హెచ్ఎం తెలిపారు.స్వచ్ఛతలో జిల్లాస్థాయి అవార్డు సాధించడంపై పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## పి గన్నవరం నూతన ఇంచార్జ్ మోకా ఆనంద్ సాగర్ ని కలిసి సత్కరించిన- మాజీ సర్పంచ్ అడబాల తాతకాపు



మామిడికుదురు అక్టోబర్ 02( మీ వార్త విలేఖరి రవి) గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా నియమితులైన పెద్దలు,మిత్రులు శ్రీ మోకా ఆనంద్ సాగర్ గారిని కలిసి శాలువా తో సత్కరించి స్వామివారి ప్రతిమ అందించి అభినందనలు తెలియజేసిన పి.గన్నవరం నియోజకవర్గ సర్పంచుల సమాఖ్య మాజీ అధ్యక్షులు అడబాల తాతకాపు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొమ్ముల రాము,అడబాల గోవిందరాజు,కొమ్ముల శివసాయి,అడబాల చిన్ని పాల్గొని సాగర్ గార్కి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన ఇంచార్జ్ నీ ఘనంగా సత్కరించిన మాజీ జడ్పీటీసీ చైర్మన్ నామన రాంబాబు



**మామిడికుదురు అక్టోబర్ 02( మీ వార్త విలేఖరి రవి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ మోక ఆనంద సాగర్ గారు మగటపల్లి గ్రామంలోని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ శ్రీ నామన రాంబాబు గారిని వారి స్వగృహ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆనంద్ సాగర్ గారిని నామన రాంబాబు గారు శాల్వతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శేరు శ్రీనివాస్ పి గన్నవరం మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుత్తుల రామకృష్ణ యూనిట్ ఇంచార్జి నిమ్మకాయల శేషు మగటపల్లి మాజీ ఎంపీటీసీ నామన నాగేశ్వరావు మాజీ సర్పంచ్ సరెళ్ల సత్యనారాయణ నామన రమేష్ నామన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చేవేంద్రపాలెం పి హెచ్ సి డాక్టర్ దోవ ప్రదీప్ కుమార్ కి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డు



**మచిలీపట్నం అక్టోబర్ 2(మీ వార్త ప్రతినిధి)** ఈరోజు మచిలీపట్నం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో పెదన మండలం చేవేంద్రపాలెం పి హెచ్ సి డాక్టర్ దోవ ప్రదీప్ కుమార్ కి కృష్ణాజిల్లా డిఎంహెచ్వో చేతులమీదుగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డు అందుకోవటం ఎంతో సంతోషంగా ఉంది అని పత్రికా ముఖంగా తెలిపారు. పెదన మండలం పి హెచ్ సి డాక్టర్ దోవ ప్రదీప్ కుమార్ తెలియజేశారు.

## దేశంలో ఓట్లు చోరీయ్యేల్లా చేపట్టిన సర్ విధానాన్ని రద్దు చేయాలీ




**కుక్కునూరు అక్టోబర్ 02(మి వార్తా ప్రతినిధి)** దేశంలో ఓట్లు చోరీయ్యేల్లా చేపట్టిన సర్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ కుక్కునూరు మండలంలో వామపక్షాలు శుక్రవారం ఆందోళన నిర్వహించారు.తాసీల్దార్ కార్యాలయం ఎదుట నాయకులు కొద్దిసేపు ఆందోళన చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలిగించడం కోసమే కేంద్ర ప్రభుత్వం సర్ ప్రక్రియ విధానానికి పూనుకొందని తక్షణమే ప్రధాన ఎన్నికల కమిషనర్ ( సీఈసీ ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ఆందోళనలో సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య, కురాకుల. బాబురావు, సోడే. నాగేష్, ఎకో. సోమరాజు, మడకం. ఉంగ, సోడే.మారయ్య, సతీష్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి. నాగేంద్రరావు,మండల కార్యదర్శి యర్ణం.సాయికిరణ్, యస్కె.వలీపాషా, మేడిపల్లి. బాబు,రమేష్,పొట్ల. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాల

గాంధీ జయంతి సందర్భంగా డిమాండ్లపై వినతిపత్రాల కార్యక్రమం



**పోలవరం మీ వార్త అక్టోబర్ 2** అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్. 2019 నుంచి వేతనాలు పెరగలేదని.. పెరిగిన నిత్యావసర ధరలతో అంగన్వాడీలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వివిధ యాప్‌ల పేరుతో అంగన్వాడీలపై పనిభారం పెంచారని తెలిపారు. అంగన్వాడీలకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు అమలు చేయాలని కోరారు.గ్రామీణ ప్రాంత అంగన్వాడీలు, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్. హెల్పర్ల ప్రమోషన్ మార్గదర్శకాల్లోని జీఓ 5ను సవరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి. మెర్జింగ్ చేసిన మినీ వర్కర్లకు వర్కర్లతో సమానంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్. పెండింగ్ టీఏ బిల్లులు చెల్లించడంతో పాటు గ్రాట్యుటీ సౌకర్యాన్ని అమలు చేయాలని కోరారు. అంగన్వాడీ ప్రీస్కూల్ పిల్లలకు రేషన్, పౌష్టికాహార మెనూ పెంచాలని డిమాండ్. అక్టోబర్ 2న గాంధీ విగ్రహాలకు, అక్టోబర్ 6న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేస్తామని ఏలూరు జిల్లా కమిటీ ప్రకటించింది.

## స్వచ్ఛ ఆంధ్ర--స్వచ్ఛ భారత్‌లో కొవ్వూరు డిపోకు నంబర్--1 అవార్డు

ఉత్తమ బస్‌స్టాండ్‌గా కొవ్వూరు ఆర్టీసీ డిపో నంబర్--1 అవార్డు

డిపో మేనేజర్ ఎన్.ఏ. నాయక్



**కొవ్వూరు మీ వార్త అక్టోబర్ 2** ఈస్ట్ గోదావరి జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర--స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ఉత్తమ బస్‌స్టాండ్‌గా కొవ్వూరు ఆర్టీసీ డిపో నంబర్--1 అవార్డు సాధించడం గర్వకారణమని డిపో మేనేజర్ ఎన్.ఏ. నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా డిపో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్ సిబ్బంది, సూపర్‌వైజర్లకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.బస్‌స్టాండ్ పరిశుభ్రత, ప్రయాణికులకు మెరుగైన సేవలు, క్రమశిక్షణతో పాటు సిబ్బంది నిరంతర కృషి వల్లే ఈ గౌరవం దక్కిందన్నారు. "పరిశుభ్రతే ప్రగతికి తొలి అడుగు" అనే స్ఫూర్తితో ఇదే ఉత్సాహాన్ని కొనసాగించి డిపోను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నంబర్--1 అవార్డు సాధించిన డిపో సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

## గూడూరు రామన్నపేట లో గ్రామసభ



**గూడూరు అక్టోబర్ 2(మీ వార్త ప్రతినిధి)** రామన్నపేట: గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చించేందుకు రామన్నపేట గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు మండల తహసీల్దార్ డి. రాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని సమస్యలు, అభివృద్ధి అంశాలపై అధికారులు, ప్రజలు చర్చించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పీఏసీఎస్ చైర్మన్ మురాల ధనేష్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న-కూటమి నాయకులు



**మామిడికుదురు అక్టోబర్ 02( మీ వార్త విలేఖరి రవి)** పాశర్లపూడి లంక లో కుడుపూడి వెంకటేశ్వరరావు మూత్రపిండాలు వ్యాధితో బాధపడుతున్నాడు ఆయనకు ఎన్టీఆర్ భరోసా నూతన పెన్షన్ మంజూరు అయింది.నూతన పెన్షన్ 10 వేలు రూపాయలు కూటమి నాయకులు ఆధ్వర్యంలో పెన్షన్ అందించారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తెలగారెడ్డి బుల్లి నాగేశ్వరరావు, టిడిపి గ్రామ శాఖ కుడుపూడి సుబ్రహ్మణ్యం,మాజీ ఎంపీటీసీ చెరుకూరి పార్వతి దేవి సత్తిబాబు, సొసైటీ డైరెక్టర్లు కుడుపూడి వెంకటేశ్వరరావు ( బుజ్జి) మరియు పంచాయతీ కార్యదర్శి కోటకొండ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జాతిపిత జయంతి కార్యక్రమంలో పాల్గొన్న -కాంగ్రెస్ మండల అధ్యక్షులు




**మామిడికుదురు అక్టోబర్ 02 (మీ వార్త విలేఖరి రవి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజవర్గం మామిడి కుదురు సెంటర్లో,ఈరోజు శ్రీ మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా, మామిడికుదురు మండల శాఖ అధ్యక్షుడు అప్పన శ్రీరామ కృష్ణ గారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ గారికి, కాంగ్రెస్ నాయకులు,పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు నీతిపూడి బాల సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకపల్లి రాంబాబు, మండల వైస్ ప్రెసిడెంట్ మండల వైస్ ప్రెసిడెంట్ బత్తుల సురేష్ బాబు, గెడ్డం వెంకటేశ్వరరావు, వానరాశి దుర్గారావు, వానరాశి దొరబాబు,అడబాల రాము, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## గ్రామసభల్లో పోలీసుల విస్తృత అవగాహన

మహిళల భద్రత.. సైబర్ నేరాలు.. మాదకద్రవ్యాలు.. బాల్య వివాహాలపై ప్రజలకు సూచనలు

పోలవరం ఎస్ ఐ పి.అప్పారావు



**పోలవరం మీ వార్త అక్టోబర్ 2** పోలవరం మండలంలోని గ్రామసభల్లో పాల్గొన్న సీఐ బి. కృష్ణకుమార్, ఎస్ఐ అప్పారావు.మహిళలు, బాలికల భద్రతకు పోలీసుల అండ ఉంటుందని భరోసా.సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచన.. మోసానికి గురైతే వెంటనే 1930కు సమాచారం ఇవ్వాలని పిలుపు.ఓటీపీ , పిన్ , సి వి వి బ్యాంకు ఖాతా వివరాలు ఇతరులకు చెప్పొద్దని హెచ్చరిక.యువత మాదకద్రవ్యాలు, గంజాయి, నాటు సారాకి దూరంగా ఉండాలని సూచన. అక్రమ సారాయి తయారీ, విక్రయాల సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి. రోడ్డు ప్రమాదాల్లో గోల్డెన్ అవర్‌లో వైద్యం అందించడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని అవగాహన.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక.గ్రామాల్లో 360 డిగ్రీ సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణకు ఉపయోగమని వివరణ. బాలలపై వేధింపులు, హింస, నిర్లక్ష్యం గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచన.. బాలికల విద్యను కొనసాగించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పిలుపు.ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యతని.. ఎలాంటి సమస్య వచ్చినా పోలీసులను సంప్రదించాలని భరోసా.

## జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు...

మానవ హక్కుల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవాడ ప్రశాంతి



**మచిలీపట్నం అక్టోబర్ 2(మీ వార్త ప్రతినిధి)** గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి....చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన మానవ హక్కుల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవాడ ప్రశాంతి గాంధీ, శాస్త్రి ఆశయాలే స్ఫూర్తిగా ప్రజాసేవకు ముందుకు సాగాలి: గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చెయ్యడానికి కూటమి ప్రభుత్వం కృషి...జై జవాన్ జై కిసాన్ లాల్ బహుదూర్ శాస్త్రి నినాదం....దేశ ప్రజలకు నేటికీ స్ఫూర్తిదాయకం,జాతిపిత మహాత్మా గాంధీ 157వ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి 122వ జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు ,పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలను నాయకులు స్మరించుకునీ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు, వారు చూపిన విలువలు తరతరాలకుస్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ సత్యం, అహింస, సేవాభావం, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తే.. లాల్ బహదూర్ శాస్త్రి క్రమశిక్షణ, నిజాయితీ, నిరాడంబరత, దేశభక్తికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీజీ సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకుని ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చారని మానవ హక్కుల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవాడ ప్రశాంతి తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో లాల్ బహదూర్ శాస్త్రి కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. ముఖ్యంగా రైతు, సైనికుల సేవలను గౌరవిస్తూ 'జై జవాన్.. జై కిసాన్' అనే నినాదంతో దేశానికి వారి ప్రాధాన్యతను చాటిచెప్పారని అన్నారు.ఈ కార్యక్రమంలో , పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారిగా చల్లపల్లి సేవలు ఆదర్శప్రాయం....



**మచిలీపట్నం అక్టోబర్ 2 (మీ వార్త ప్రతినిధి)** కృష్ణాజిల్లా జిల్లా పంచాయతీ అధికారిగా పనిచేసిన దివంగత చల్లపల్లి కోదండ రామయ్య సేవలు ఆదర్శప్రాయం అని పలువురు వక్తలు అన్నారు. కోదండరామయ్య శత జయంతి సందర్భంగా మరియు గాంధీ జయంతి పురస్కరించుకుని శుక్రవారం చల్లపల్లి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మచిలీపట్నం ముస్తాఖాన్ పేట ఎస్టీ కాలనీలో 200 మందికి స్వీట్లు వాటర్ బాటిళ్లు అన్నదానం నిర్వహించారు. తొలుత చల్లపల్లి కోదండరామయ్య చిత్రపటానికి పూలమాలలు వేశారు. చల్లపల్లి తన పదవీకాలంలో గ్రామాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని పదవికి వన్నె తెచ్చారని వక్తలు అన్నారు. నీతి నిజాయితీతో ఉన్నతాధికారుల మన్ననలు పొందిన జిల్లా పంచాయతీ అధికారిగా చల్లపల్లి కోదండరామయ్య చరిత్రలో మిగిలిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సహాయ న్యాయవాది సిహెచ్ వి ఫణికేశ్వరరావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకి శెట్టి బాలాజీ, చల్లపల్లి రవి శేఖర్, చల్లపల్లి ఆంజనేయ ప్రసాద్, కానుకొలను మధుసూదన్ రావు వరలక్ష్మి,వి. వెంకటరమణ పద్మజ న్యాయవాదులు కనుక మాజీ కార్యదర్శి న్యాయవాదుల సంఘం మాజీ కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా చేనేత కార్మికునికిమేమున్నాం సేవా సంస్థ సహాయం



**పెడన అక్టోబర్ 2(మీ వార్త ప్రతినిధి)** జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా చేనేత కార్మిక పెద్దాయనకి మేమున్నాం సేవా సంస్థ తరపున సత్కారం, ఆర్థిక సహాయం అందించిన మేమున్నాం సేవా సంస్థ వ్యవస్థాపకులు శ్రీనివాస్ వీణం,శుక్రవారం కృష్ణాజిల్లా పెడన పట్టణం రెండవ వార్డు చేనేత కార్మికులు పెద్దలు పేరక తాతారావు 77 గారు అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని శాంతి సహనంతో జీవనం సాగిస్తున్న వృద్ధునికి గాంధీ జయంతి సందర్భంగా వారిని దుశ్శాలువతో సత్కరించి మేమున్నాం సేవా సంస్థ తరపున 3000/- నగదు మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది .బాధ్యత గల పౌరులుగా ఆ జాతిపిత మహాత్మా గాంధీకి నివాళితో కృతజ్ఞతగా వృద్ధునికి సేవ చేయడం బృహత్తర కార్యక్రమం అని స్థానిక ప్రజలు సంఘ సంస్కర్తలు కొనియాడారు .ఈ కార్యక్రమంలో మేమున్నాం సేవా సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ శ్రీనివాస్ వీణం సభ్యులు కొలుకుల శ్యామ సుందరరావు పట్టిసపు పవన్ కళ్యాణ్ స్థానిక ప్రజలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు .సామాజిక సేవలో శ్రీనివాస్ వీణం మిత్ర బృందం

# ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు

ఏలూరు పట్టణంలో ప్రత్యేక ట్రాఫిక్ తనిఖీలు నిర్వహించినారు

ఏలూరు డీఎస్పీ శ్రీ డి. శ్రావణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక డ్రైవ్ ను ఈ రోజు అనగా 02-10-2026 వ తేదీన ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఈ తనిఖీలు చేపట్టారు.

ఏలూరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ లక్ష్మణరావు గారు, ఎస్సైలు శ్రీధర్ గారు, రాంబాబు గారు మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారుల ప్రత్యేక బృందాలు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఈ డ్రైవ్‌లో పాల్గొన్నారు.

ఏలూరు పట్టణంలో నిర్వహించిన ఈ ప్రత్యేక వాహన తనిఖీలలో మొత్తం 107 కేసులు నమోదు చేయడం జరిగింది.

హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపినవారిపై 94 కేసులు నమోదు చేయగా, ఒక్కో కేసుకు రూ. 1,000 చొప్పున మొత్తం రూ. 94,000/- జరిమానా విధించబడింది.

డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం మరియు మైనర్ డ్రైవింగ్‌కు సంబంధించి 2 కేసులు నమోదు చేయగా, ఒక్కో కేసుకు రూ. 5,000 చొప్పున మొత్తం రూ. 10,000/- జరిమానా వేశారు.

??ఇతర నిబంధనలు ఉల్లంఘనలు పాటించని ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి 11 కేసులు నమోదు చేయబడ్డాయి.

ఈ ప్రత్యేక డ్రైవ్ ద్వారా మొత్తం 107 కేసులకు గాను రూ. 1,04,000/- జరిమానా విధించడం జరిగింది.

ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు గారు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర



వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.

మోటార్ వెహికల్ చట్టం ప్రకారం సాధారణంగా విధించే కొన్ని ముఖ్యమైన ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు మరియు వాటి జరిమానాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి

ద్విచక్ర వాహనం నడిపేవారు లేదా వెనుక కూర్చునేవారు హెల్మెట్ ధరించకపోతే రూ. 1,000/- జరిమానా విధించబడుతుంది.

కార్లలో ప్రయాణించేటప్పుడు డ్రైవర్ మరియు పక్కన కూర్చునే వారు సీట్ బెల్ట్ పెట్టుకోకపోతే రూ. 1,000/- జరిమానా పడుతుంది.

లైసెన్స్ లేకుండా లేదా అనర్హులై వాహనం నడిపితే రూ. 5,000/- వరకు జరిమానా లేదా శిక్ష ఉంటుంది.

మైనర్లు వాహనం నడిపితే వాహన యజమాని/తల్లిదండ్రులకు రూ. 25,000/- జరిమానాతో పాటు ఒక సంవత్సరం పాటు వాహన రిజిస్ట్రేషన్ (=ఆ) రద్దు చేయబడుతుంది.

మద్యం లేదా మత్తు పదార్థాలు సేవించి వాహనం నడిపితే మొదటిసారి రూ. 10,000/- జరిమానా



మరియు జైలు శిక్ష విధించబడుతుంది.

వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడితే మొదటిసారి రూ. 5,000/- వరకు జరిమానా విధిస్తారు.

నిర్ణయించిన వేగ పరిమితిని మించి వాహనం నడిపితే వాహన రకాన్ని బట్టి రూ. 1,000/- నుండి రూ. 2,000/- లేదా అంతకంటే ఎక్కువ జరిమానా ఉంటుంది.

ద్విచక్ర వాహనంపై ఇద్దరికంటే ఎక్కువ (మూడు మంది) ప్రయాణిస్తే రూ. 1,200/- వరకు జరిమానా వర్తిస్తుంది.

వ్యతిరేక దిశలో లేదా నిషిద్ధ మార్గాల్లో వాహనం నడిపితే భారీగా జరిమానాలు మరియు చట్టపరమైన చర్యలు ఉంటాయి.

సరైన ఇన్సూరెన్స్ పత్రాలు లేకపోతే మొదటిసారి రూ. 2,000/- జరిమానా పడుతుంది. ప్రాంతాన్ని బట్టి, స్థానిక ప్రభుత్వ మార్పుల ఆధారంగా జరిమానా మొత్తాలలో స్వల్ప తేడాలు ఉండవచ్చును అని ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు గారు తెలియ చేసినారు.

# అమలాపురం పట్టణంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, అక్టోబర్, 2**
అమలాపురం పట్టణం గడియార స్తంభం సెంటర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను బీజేపీ పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జీవితం, ఆలోచనలు, ఆశయాలు దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అహింస, సత్యం, శాంతి మార్గాల ద్వారా స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం భారత చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వం, సోదరభావం, సామరస్యంతో జీవించాలన్నది ఆయన ఆకాంక్ష అని తెలిపారు. గాంధీజీ పాటించిన స్వచ్ఛత, స్వదేశీ, గ్రామ స్వరాజ్యం, ఆత్మనిర్భరత వంటి విలువలు నేటికీ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుతో దేశవ్యాప్తంగా స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత లభించిందని, గాంధీజీ కలలు కన్న స్వచ్ఛ భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని



నల్లా పవన్ కుమార్ పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. "గాంధీజీని కేవలం జయంతి రోజున స్మరించుకోవడం మాత్రమే కాకుండా, ఆయన చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను మన జీవితాల్లో ఆచరించాలి" అని నల్లా పవన్ కుమార్ అన్నారు. యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు గాంధీజీ ఆశయాలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అరిగెల నాని, రాష్ట్ర బీజేపీ ఆక్వా కల్చరల్ సెల్ కన్వీనర్ గోకరకొండ గంగన్న స్వామి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పావులూరి వెంకట్, ఇళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్ర ఉత్సవాల ఆహ్వానపత్రం ఆవిష్కరణ

శ్రీ నూకాలమ్మ అమ్మవారి అష్టమ (8వ) దశర

**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 2 ( మీ వార్త ప్రతినిధి ):** పట్టణ ఇలవేల్పు దేవత, ఉత్తరాన కొలువైయున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో అష్టమ(8వ) దశర శరన్నవరాత్రుల కార్యక్రమాల వివరాలతో కూడిన ఆహ్వానపత్రం శుక్రవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ శాశ్వతచైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు ) నిర్వహణలో చైర్మన్ రొంగల నాగేశ్వరరావు, ప్రధానకార్యదర్శి చిటికెన రాంబాబుతో కూడిన ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. డాక్టర్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ, దశరా మహోత్సవాల పత్రిక ఆవిష్కరణలో భాగంగా మొదటి ఆహ్వాన పత్రికను సూపర్ స్పెషాలిటీ కార్డియాలజీ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ వేణు చేతులు మీదుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశామన్నారు. అక్టోబర్ 11 నుండి 25 వ తేదీ సాయంత్రం జరిగే 93 వ చండీ హోమంలో మహాపూర్ణాహుతితో శరన్నవరాత్రి వేడుకలు సంపూర్ణమవుతాయని, రోజుకో అలంకరణ, విశేష అర్చన స్వయంగా భక్తులే ఆచరించుకొనే



అవకాశం భక్తులు వినియోగించుకోవాలని కోరుతూ ఆహ్వానం పలికారు. వీరంపాలెం శ్రీ బాలా త్రిపుర సుందరీ పీఠం ఆధ్యాత్మిక సేవాప్రతినిధి ఈమని శశి కుమార్ శర్మ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. పరాభవ నామ సంవత్సరంలో జరిగే దసరా వేడుకలు 25 వ తారీఖు వరకూ కొనసాగడంతో భక్తులకు అమ్మవారి వరంగా ప్రతీ సంవత్సరం 15 రోజులు ఆధ్యాత్మిక సాధనకు లభించడం విశేషమని, కార్యక్రమ సరళి తెలిపారు. ఆధ్యాత్మికవేత్త కే ఎల్ ఎన్ ధనకుమార్ మాట్లాడుతూ నూకాలమ్మ అమ్మవారి మహిమను వివరించి అమ్మను దర్శించి తరించమని భక్తులను కోరారు. శ్రీ నూకాంబిక ప్రసాద వితరణ భక్త బృందం సభ్యులు చిట్లూరి సుబ్బారావు నేతృత్వంలో పులిహోర పరమాన్నం ప్రసాద వితరణ చేశామని ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలియజేశారు.

శ్రీ గోకుల తిరుమల పారిజాతగిరి చైర్మన్ అల్లూరి రామకృష్ణ, శ్రీ ముత్యాలమ్మ ఆలయ నిర్మాణ కర్త బవిరిశెట్టి మురళీకృష్ణ తదితర పట్టణ ప్రముఖులు

ఆలయ కమిటీ సభ్యులు నౌడు సత్య నూకరాజు, చింతకాయల అచ్చిరాజు, రొంగల పుల్లయ్య, గాలి నూకరాజు, చిట్లూరి సర్వేశ్వరరావు, భీమిరెడ్డి జోగిబాబు, పైల శ్రీనివాస్, పోలుపర్తి రాము, యేక శ్రీనివాసరావు, త్రిపుర రమేష్, నాళం రాజు తదితర కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారని ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలియజేశారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటాం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

నిస్వార్థంగా సేవలందించే పాత్రికేయులకు ప్రభుత్వం అండగా ఉంటుందని నియోజకవర్గం లో ఉన్న పాత్రికేయులందరికీ తాను ఎల్లవేళలా తోడుగా ఉంటానని ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. జాతీయ కోరికల దినోత్సవం సందర్భంగా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం జాతీయ కోరికల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం గాంధీ మండపం వద్ద తమ న్యాయమైన కోరికలు తీర్చాలంటూ గాంధీ మహాత్మునికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల బాబ్జి లకు జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నానని, వాటితోపాటు జర్నలిస్టులకు కార్యాలయ ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. వలవల బాబ్జి మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలను తీర్చాలని వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఇప్పటికే ప్రభుత్వం జర్నలిస్టుల హెల్త్ స్కీం పునరుద్ధరించిందని వాటితో పాటు జర్నలిస్టులపై దాడులకు రక్షణగా కమిటీ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైలవరపు రవి కిరణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంఘటితమై ముందుకు వెళితే హక్కుల సాధన సాధ్యమవుతుందని అంతా కలిసి ఒక శక్తి లా పనిచేయాలని కోరారు. ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి మురళీకృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఐజేయు పిలుపుమేరకు జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం నిర్వహిస్తున్నామని 20 సంవత్సరాలు వృత్తిలో పనిచేసిన జర్నలిస్టులకు పింఛన్ స్కీమ్ అమలు చేయాలని ఇప్పటికే తమిళనాడు సహా ఎనిమిది రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు.



జిల్లా ప్రధాన కార్యదర్శి గజపతి వరప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జాతీయ కోరికల దినం ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో కొనసాగుతుందని గాంధీజీ సూచించిన శాంతి మార్గంలోనే మన కోరికలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సీనియర్ పాత్రికేయులు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ మొహిద్దిన్ మాట్లాడుతూ యువ పాత్రికేయులు విలువలతో పనిచేయాలని సమాజ హితం ఆకాంక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, ఏవి రామరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు బాసంశెట్టి బాల బాలాజీ, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొడమంచిలి ఆశీర్వాదరావు, కోశాధికారి కాసాని వెంకటరత్నం, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద్దోజు మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు సురగాల రాంబాబు, శీలి రాజు, డోలా కళ్యాణ్ కృష్ణ, సహాయ కార్యదర్శి చిట్రోజు కృష్ణ, కార్యవర్గ సభ్యులు కళింగ లక్ష్మణరావు, మండల కమల్ కుమార్, చిన్నమిల్లి నాగప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు కుదుళ్ల నారాయణరావు, శీలి మహేష్, గంటా శివ, కాకర్లమూడి శ్రీనివాస్, మణికంఠ, అయితం ప్రసాద్, సింగలూరి వీర్రాజు, రొక్కాల నాగ బుజ్జి, టి నాగేశ్వరరావు, షేక్ నాగూర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత జయంతి కార్యక్రమంలో పాల్గొన్న - మండల అధ్యక్షులు జాలెం శ్రీనివాసరాజా



**మామిడికుదురు అక్టోబర్ 02( మీ వార్త విలేఖరి రవి)** మామిడికుదురు సెంటర్లో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ నెంబర్ జాలెం శ్రీనివాస్ రాజా మాట్లాడుతూ గాంధీ గారు అసలు పేరు "మోహన్ దాస్ కరంచంద్ గాంధీ" అని ఆయన అక్టోబర్ 2, 1869 గుజరాత్ లోని పోరుబందర్ లో జన్మించారు. స్వాతంత్ర సంగ్రహంలో 1920 నుంచి 47 వరకు గాంధీ యుగం గా పేర్కొంటూ, ఆయన సత్యం ,అహింస అనే బలమైన సిద్ధాంతం తో ఉద్యమాలు చేపట్టారు, అనేకసార్లు జైలుకు వెళ్లారు. ఆయన చేసిన ఉద్యమాలు ఫలితంగా మనకు స్వాతంత్రం వచ్చిందని, ఆయనతో పాటుగా అనేక మహానుభావుడు ఉద్యమాలు చేశారని, ఫలితంగా 1947 ఆగస్టు 15 స్వతంత్రం వచ్చిందని పేర్కొన్నారు. గాంధీ గారికి "మహాత్మా" అని బిరుదు రవీంద్రనాథ్ ఠాగూర్ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. మహాత్మగాంధీ జనవరి 30, 1948 న్యూఢిల్లీలోని బిర్లా హౌస్ ప్రార్థన సమావేశానికి వెళుతుండగా తన అనుచరుడు గాడ్సే చేతులో హత్యకు గురి అయ్యారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ విభాగం అధ్యక్షులు బల్ల సతీష్, పాశర్లపుడి సొసైటీ చైర్మన్ మంద గాంధీ, మాజీ ఉపసర్పంచ్ తుండూరి బుజ్జి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కంకిపాటి నరసింహారావు, కోలా శ్రీనివాస్, బత్తుల శేఖర్ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలవరం డీఎస్పీ కె.జయకృష్ణ ఆకస్మిక బదిలీ

**పోలవరం మీ వార్త అక్టోబర్ 2**
ఏలూరు జిల్లా పోలవరం సబ్ డివిజన్ డీఎస్పీ కె.జయకృష్ణ ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఆయనను గన్నవరం సబ్ డివిజన్ డీఎస్పీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉత్తర్వుల మేరకు శుక్రవారం గన్నవరం సబ్ డివిజన్‌లో ఆయన బాధ్యతలు స్వీకరించారు. కె.జయకృష్ణ పోలవరం డీఎస్పీగా జూలై 27న బాధ్యతలు చేపట్టారు. తక్కువ వ్యవధిలోనే ఆయనకు బదిలీ ఉత్తర్వులు రావడం చర్చనీయాంశంగా మారింది. పోలవరం సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ఆయన ప్రాధాన్యం ఇచ్చారు. పలు సందర్భాల్లో పోలీసు అధికారులు, సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువయ్యేలా చర్యలు చేపట్టారు. గన్నవరం సబ్ డివిజన్‌లోనూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. బాధ్యతల స్వీకరణ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.




# మహిక ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవలు ప్రారంభం



**ముమ్మిడివరం అక్టోబర్ 2మీవార్త ప్రతినిధి** గ్రామీణ ప్రాంతంలో ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు సేవలందించడం శుభ పరిణామమని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీలోని మహిక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో శుక్రవారం నుండి నూతనంగా ప్రారంభించిన ఎన్టీఆర్ వైద్య సేవ, ఈహెచ్ఎస్ సేవలను ఎమ్మెల్యే బుచ్చిబాబు లాంఛనంగా ప్రారంభించారు. ముమ్మిడివరం ప్రాంతంలో పేదలకు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా మహిక ఆసుపత్రి మొదటిగా వైద్య సేవలు ప్రారంభించిందన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ చోడపనీడి కళ్యాణిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, తాడి నరసింహారావు, చెల్లి అశోక్, ఏఎంసీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ గొలకోటి దొరబాబు బద్రి రమ చోడపనీడి బాలకృష్ణ, చౌడపనీడి చక్రధరరావు, చోడపనీడి మణికంఠ, విళ్ల వీరాస్వామినాయుడు, యాళ్ళ ఉదయ్, గంజి జాజిలతోపాటు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభ




**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 2 ( మీ వార్త ప్రతినిధి )** మండల పరిధిలోని వేగవరం గ్రామ పంచాయతీ కార్యాలయం లో గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ర్పించారు. అనంతరం జంగారెడ్డిగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, వేగవరం గ్రామ ప్రత్యేక అధికారి కే. కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, సంక్షేమ పథకాలు, ఉపాధి హామీ పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారి దాసరి రాంబాబు, ఏపీఓ శ్రీదేవి, సచివాలయం 2 పీడీఓ.కే. ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ కొప్పుల రామ్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, అధికారులు, రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు, ఉపాధి హామీ పథకం శ్రామికులు పాల్గొన్నారు.

# దర్భగూడెంలో జరిగిన హత్య కేసు నిందితుడు అరెస్ట్.

**48 గంటల్లో నిందితున్ని పట్టుకున్న జీలుగుమిల్లి పోలీసులు.**





**జీలుగుమిల్లి, (మీ వార్త ప్రతినిధి)** మండలం లోని దర్భగూడెం గ్రామ లో ఇటీవల జరిగిన పిల్లెం. వెంకయ్య హత్య కేసును 48 గంటల్లో సేదించినట్లు శుక్రవారం మీడియా సమావేశంలో జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్,బి. యాదగిరి తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్భ గూడెం గ్రామం బాబూజీ కాలనీకి చెందిన పిల్లెం వెంకయ్య 29వ తేదీ తెల్లవారుజామున కుంతీదేవి ఆలయం అరుగుపై నిద్రిస్తుండగా హత్యకు గురయ్యారని, మృతుని కుమారుడు పిళ్ళెం చైతన్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా ఫింగర్ ప్రింట్ యూనిట్, డాగ్స్ స్కాడ్ సహాయంతో సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి శాస్త్రీయ ఆధారాలు సేకరించి సాక్షులను విచారించి ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్టు సిఐ తెలిపారు, ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం సుమారు 1.30 నిమిషాలకు దర్భ గూడెం గ్రామ శివారు ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ వద్ద పోలీసులు చూసి పారిపోతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా, దర్భ గూడెం గ్రామం కొత్త కాలనీకి చెందిన, బొమ్ము అజయ్ కుమార్ హత్యా చేసినట్లు అంగీకరించాడని, హత్యకు వాడిన గొడ్డలని లక్ష్మీపురం గ్రామ శివారు పొదల్లో దాసిన ఆయుధాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు, గత కొంతకాలంగా మృతుడు పిల్లం వెంకయ్య మద్యం సేవించి రాత్రి వేళలో నిందితుడి ఇంటికి వచ్చి అతని తల్లిని దుర్భాషలాడుతూ చంపుతానని బెదిరిస్తూ గొడవ చేస్తుండటంతో నిందితుడు కక్షాపెంచుకొని హత్య చేసినట్లు అంగీకరించాడని ఆయన తెలిపారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం ముద్దాయిని అరెస్టు చేసీ కోర్టులో హాజరు పరుస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్, బి. యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి ఎస్సై క్రాంతి కుమార్. సిబ్బంది పాల్గొన్నారు..

# మహాత్ముడి సేవలు మహనీయం

**గాంధీజీ వీరోచిత పోరాటం చిరస్మరణీయం**

**జయంతి వేడుకల్లో సుధీర్ మాస్టర్,**





**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,**అక్టోబర్ 2: తుని మండలం ఎస్ అన్నవరం గ్రామంలో భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ అందించిన సేవలు మహనీయమని, అహింసా మార్గంలో ఆయన సాగించిన విరోచిత పోరాటం చిరస్మరణీయమని సుధీర్ మాస్టారు కొనియాడారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని ఎస్ అన్నవరం గ్రామంలో గాంధీ విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాస్టర్ సుధీర్ గారు మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి అనే ఆయుధాలతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గాంధీజీ సాగించిన ఉద్యమం ప్రపంచ చరిత్రలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నారు. స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగాలు, ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన నాయకత్వం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. గాంధీజీ ఆశయాలను ఆచరించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సత్యం, అహింస, సేవాభావం, సామాజిక సమానత్వం వంటి గాంధీజీ సిద్ధాంతాలను ప్రజలు, ముఖ్యంగా యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, శాంతి, సామాజిక సామరస్యానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ జయంతి కార్యక్రమంలో సుధీర్ మాస్టారు మరియు స్కూలు పిల్లలు పాల్గొన్నారు

# అనంతగిరి మండలంలో ఘనంగా వి బి జి రామ్ జి' గ్రామసభలు.

**ప్రజలకు ప్రత్యేక అవగాహనలి**

**2026-27 ఉపాధి హామీ ప్రణాళికలపై ముందస్తు కసరత్తు!**

**రూ.55.94 కోట్ల వేతనాల బడ్జెట్‌తో 17.93 లక్షల పనిదినాల కల్పనే లక్ష్యం.**

**ఏపీఓ సన్యాసినాయుడు.**





**అనంతగిరి,అక్టోబర్ 2 ( మీ వార్త )** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని అనంతగిరి మండల వ్యాప్తంగా ఉన్న 20 పంచాయతీలలో గ్రామసభలు అత్యంత ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,మరియు వేతనదారులు ఈ సభలలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈ ఏడాది 'వి బి జి రామ్ జి' నూతన గ్రామసభ కావడం విశేషం. ఈ నేపథ్యంలో,పథకంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు ఉపాధి హామీ సిబ్బంది ప్రత్యేక స్టాళ్లు, ఏర్పాట్లు చేశారు.మండల ప్రగతి గణాంకాలను అనంతగిరి మండల ఏపీఓ సన్యాసినాయుడు మాట్లాడుతూ,మండలంలో ఉపాధి హామీ పథకం అమలు తీరును,బడ్జెట్ వివరాలను లబ్ధిదారులకు వివరించారు.మండలంలో ప్రస్తుతం 14,346 జాబ్ కార్డులు ఉండగా,వాటి పరిధిలో మొత్తం 23,432 మంది వేతనదారులు నమోదై ఉన్నారని తెలిపారు. వీరందరికీ కలిపి సంవత్సరానికి 17,93,250 పని దినాలను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.దీని ద్వారా యావరేజ్‌గా మొత్తం రూ.55.94 కోట్ల రూపాయల వేతనాన్ని కూలీల ఖాతాల్లోకి నేరుగా జమ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
2026-27 పనుల గుర్తింపుపై టెక్నికల్ అసిస్టెంట్ల సూచనలు సభలో పాల్గొన్న ప్రతి పంచాయతీ టెక్నికల్ అసిస్టెంట్లు మాట్లాడుతూ,ఉపాధి హామీ పనులలో నాణ్యత,ముందస్తు ప్రణాళిక చాలా కీలకమని చెప్పారు.రాబోయే 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామాల్లో చేపట్టాల్సిన సిమెంట్ రోడ్లు, చెరువుల పూడికతీత,కాలువల నిర్మాణం,మరియు సామాజిక వనరుల అభివృద్ధి వంటి పనులను ఇప్పుడే ఐడెంటిఫికేషన్ (గుర్తించడం) చేయాలని సూచించారు.గ్రామసభ ఆమోదంతో ఈ పనుల నివేదికలను ముందుగానే సంసిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు వివరించారు.పారదర్శకతకు పెద్దపీట గ్రామాల్లో జరిగే ఉపాధి హామీ పనుల వివరాలు, సామాజిక తనిఖీ నివేదికలు,మరియు నిధుల ఖర్చులను ఎప్పటికప్పుడు గ్రామ సభల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచుతామని అధికారులు వెల్లడించారు.ఈ సభలలో స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ఈసీలు, కూలీలు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రణాళికలపై చర్చించారు.

# జాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయ సాధనకు అంతా కృషి చేద్దాం

**దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను**



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,**అక్టోబరు 2 : జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, సామాజిక సమానత్వం, సేవాభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, పార్టీ సీనియర్ నాయకుడు, తాజా మాజీ వైస్ ప్రెసిడెంట్ జగతా శ్రీను పిలుపునిచ్చారు. శుక్రవారం గాంధీజీ జయంతి సందర్భంగా పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల పాత పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు దుగ్గపల్లి సాయిబాబా, జగతా శ్రీను మాట్లాడుతూ... కుల, మత, వర్గ భేదాలు లేని సమాజం కోసం గాంధీజీ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. అంటరానితనం నిర్మూలన, సామాజిక సమానత్వం కోసం ప్రజల్లో కల్పించిన చైతన్యం తరతరాలకు తీపి గుర్తులుగా మిగిలిపోతాయన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీ అవలంబించిన సత్యాగ్రహం, అహింసా మార్గాలు నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అంటరానితనం నిర్మూలన, సామాజిక సమానత్వం, గ్రామాల అభివృద్ధి కోసం గాంధీజీ చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని నేటి తరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వైస్ చైర్మన్ మాడుగుల రమణ, వార్డు సభ్యులు జగతా శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు అడారి నూకరాజు, మోహన్,
ఫిరాది రాజు, పోసిన వీరబాబు, నెలపర్తి నాగరాజు, దండా లోవరాజు, శ్రీపతి ప్రభాకర్, సలీం సాహిద్, కాళ్ల నూకరాజు, జోగారావు, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.యల్.యన్ దీక్షితులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఆయన మాట్లాడుతూ గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు .

## మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు



**మచిలీపట్నం అక్టోబర్ 2(మీ వార్త ప్రతినిధి)** ది 2-10-2026 మచిలీపట్నం మండలం పెద్ద కానూరు గ్రామం లోని కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గారు శ్రీ గోపు సత్యనారాయణ గారు ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతిపిత స్వర్గీయ మహాత్మా గాంధీ 157 వ జయంతిని అదేవిధంగా భారతదేశ రెండవ ప్రధానమంత్రి, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతిని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు.ఈ దేశ స్వాతంత్రం కోసం వారు చేసిన కృషిని గూర్చి కీర్తించినారు.వారు నిస్వార్థ దేశభక్తులని, ఈ దేశం కోసం అహర్నిశలు పనిచేసిన మహానుభావులని అలాంటి వారిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడిచి ఈ దేశఉన్నతకి ప్రతి ఒక్కరు పాటుపడవలసిన అవసరం ఉందని తెలియచేశారు , ఈ కార్యక్రమంలో మన కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వర ప్రసాద్, వి ఆర్ ఓ సుబ్బయ్య దాసు, పీత రాము, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, బొల్లిశెట్టి నాని, గణపబత్తుల నాగ పాము, ఈవాన సత్యనారాయణ, బొమ్మిడి కొండలరావు, తిరుమలశెట్టి పిచ్చయ్య, బొమ్మిడి ఏడుకొండలు,కొక్కిలిగడ్డ ప్రభు దాసు, బోట్ల రాజేష్ ,గోకపై విజయ్, బోట్ల సాయి, విలేజ్ క్లినిక్ సిబ్బంది, బుక్ కీపర్స్,స్వర్ణ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సత్యం, అహింస, శాంతికి మరో పేరే గాంధీజీ

**వైసీపీ ఇంచార్జ్ వడ్డీ రఘురాం నాయుడు**



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 02 (మీ వార్త ప్రతినిధి):**తాడేపల్లిగూడెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంఛార్జ్ వడ్డీ రఘురాం నాయుడు పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ, సత్యం, అహింస, శాంతి అనే మూడు సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపించిన మహానుభావుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకువచ్చిన ఆయన నాయకత్వం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. గాంధీజీ చూపిన మార్గం సమాజంలో శాంతి, ఐక్యత, సత్యనిష్ఠకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ద

## ఎంపీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు.





**ఏలూరు, అక్టోబర్ 02:** ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వట్లూరు సీతాపురంలోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్ముని చిత్రపటంపై పూలు చల్లి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, దేశ స్వాతంత్ర్య సాధనలో బాపూజీ అందించిన సేవలను, ఆయన అనుసరించిన శాంతి, అహింస మార్గాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కార్యాలయ సిబ్బంది, టీడీపీ స్థానిక నేతలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆశయాలను అనుసరించాలి



**పుల్లలచెరువు, అక్టోబర్ 2 ( మీ వార్త)** మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని ఎస్సై బి సాంబశివరావు కోరారు. మండల కేంద్రమైన పుల్లలచెరువు గాంధీ కళ ప్రాంగణం వద్ద మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు జీవీ గురునాదశీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎస్సై సాంబశివరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘ కౌన్సిల్ సభ్యులు ఉప్పల హనుమంతరావు లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలు, సత్యం, అహింస, శాంతి, సేవాభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొర్లకుంట జానకి రఘు, లింగంగుంట్ల రాములు,మేడికొండ లక్ష్మీనారాయణ, కాయకోకుల ఇదెమ్మ, గాజులపల్లి కిష్టయ్య, కాసుల నాగేశ్వరరావు, గోపవరపు చెన్నకేశవులు, కాసుల రాంప్రసాద్, పువ్వాడ వంశీ, బలిగొడుగు కృష్ణమూర్తి, కుడుముల లాలయ్య, సాంబి రెడ్డి, చింతలచెరువు రాములు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొని పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

## మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గాంధీ మహాత్మా జయంతి వేడుక



**కోరుకొండ అక్టోబర్ 2 (మీ వార్త ప్రతినిధి)** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండల ప్రధాన కేంద్రంలో మానవతా స్వచ్ఛంద సంస్థ, ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు. కోరుకొండ ఆర్ టి సి బస్టాండ్ సమీపంలో ఉన్న మహాత్మా గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాంధీజీ సేవలను స్మరించుకున్నారు. అలాగేమానవతాస్వచ్ఛంద సంస్థ ద్వారా కోరుకొండ మండలంలో నిరుపేద కుటుంబాలకు తక్షణ సహాయార్థం, వారికి కొంత గ్రాసం ఇస్తూ, పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను స్ఫూర్తిగా తీసుకుని సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. అనంతరం స్వీట్లు పెంచిపెట్టి వేడుక చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సింగారపు వెంకటేశ్వరరావు, కార్యదర్శి కొచ్చర్ల రమేష్ కుమార్ , అసోసియేషన్ అధ్యక్షులుగా షేక్ రహీమా బేగం, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కొచ్చెం శ్రీనివాస్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓలేటి నరసింహమూర్తి, ఓలేటి వెంకన్న బాబు,అయిల రామకృష్ణ, యొజ్జపార్వతీశం పలువురు పాల్గొన్నారు.

## బెస్ట్ టీచర్స్ అవార్డులు అందుకున్న మాతృశ్రీ విద్యానికేతన్ ఉపాధ్యాయినులు



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,అక్టోబరు 2 :** పాయకరావుపేట మండలం, సత్యవరం గ్రామంలో గల "మాతృశ్రీ విద్యానికేతన్" లో పనిచేస్తున్న ఉపాధ్యాయినిలు జి శ్రీదేవి, కె కుమారిలకు బెస్ట్ టీచర్స్ అవార్డులు లభించాయి. శుక్రవారం విశాఖపట్నం, ఆంధ్ర యూనివర్సిటీ, వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్-ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వీరికి అపోస్మ స్టేట్ ప్రెసిడెంట్ తులసి, విష్ణు ప్రసాద్ ఈ బెస్ట్ టీచర్స్ అవార్డులు ప్రధానం చేశారు. బెస్ట్ టీచర్స్ అవార్డులు అందుకున్న వీరిని ప్రిన్సిపాల్ కొండబాబు, కరస్పాండెంట్ కిషోర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అపోస్మ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, మాతృశ్రీ విద్యానికేతన్ ప్రిన్సిపాల్ కొండబాబు, కరస్పాండెంట్ కిషోర్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా సాగాలి: బీజేపీ నేతలు



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 02 (మీ వార్త ప్రతినిధి)** దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలని బీజేపీ నేతలు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ, దివంగత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బీజేపీ తాడేపల్లిగూడెం పట్టణ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు దువ్వా శ్రీను అధ్యక్షత వహించారు. గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈతకోట తాతాజీ మాట్లాడుతూ, గాంధీ, శాస్త్రి స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. గాంధీ అహింసా సిద్ధాంతాన్ని, శాస్త్రి జై జవాన్ జై కిసాన్ నినాదాన్ని అనుసరిస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాంచుమర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ, గాంధీ, శాస్త్రి సిద్ధాంతాల అమలుతోనే దేశాభివృద్ధి సాధ్యమని, వారి మార్గంలో నడవడమే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, పడాల కావ్య రెడ్డి, కసిరెడ్డి నాగదుర్గ, మారిశెట్టి నరసింహమూర్తి, తాడాల సూర్యకుమారి, గోకా మహాలక్ష్మి, వి.ఆర్.వి.ఎల్. నారాయణ, రామగాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి ఏకలవ్య పాఠశాల సమస్యలను పరిశీలించిన వైస్ చైర్పర్సన్ దీసరి దేముడమ్మ.





**అనంతగిరి,అక్టోబర్ 2 ( మీ వార్త )** అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను వైస్ చైర్పర్సన్ దీసరి దేముడమ్మ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ నాయక్ తో కలిసి విద్యార్థులకు అందుతున్న వసతులు,భోజన మెనూ తదితర అంశాలను పరిశీలించారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని,వాటిని ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లారు.ప్రస్తుతం పాఠశాలలో వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రిన్సిపాల్ మోహన్ నాయక్ తెలిపారు.దసరా సెలవుల అనంతరం పాతకోటలో నిర్మించిన నూతన భవనంలో తరగతులను కొనసాగించాలని ప్రిన్సిపాల్ మోహన్ నాయక్ కోరారు.విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నూతన భవనంలో తరగతులు త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానని దీసరి దేముడమ్మ తెలిపారు.

## గాంధీ జయంతి సందర్భంగా ఫల మొక్కలు నాటిన మానవతా సంస్థ



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 02 (మీ వార్త ప్రతినిధి)** గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం టిడ్కో గృహ సముదాయం వద్ద గల శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత కేదారేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మామిడి, పనస, సపోటా వంటి ఫలసాయాన్ని ఇచ్చే మొక్కలను నాటారు. అనంతరం గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మానవత సంస్థ అధ్యక్షుడు కర్రి రాజారావు, కార్యదర్శి బొడ్డు అరుణ, సహ కార్యదర్శి ఊడిమూడి శ్రీనివాసరాజు, జినపనేని రాజేంద్ర కుమార్, చేకూరి బంగార్రాజు, బురిడీ సతీష్, మిరియాల కిషోర్ కుమార్, శ్రీలీల, ప్రశాంతి, జక్కిలింకి రామకృష్ణ, వాసా భక్తుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర,



**జీలుగుమిల్లి, అక్టోబర్-02,( మీ వార్త ప్రతినిధి)** శ్రీ సత్య సాయి రథయాత్ర కొయ్యలగూడెం మొదలుకొని మండలంలోని అంకన్నగూడెం నుండి జీలుగుమిల్లి వరకు శుక్రవారం ఘనంగా సాగింది. స్థానిక శ్రీ జగదాంబ కూడలిలో ఈ రథానికి శ్రీ సత్య సాయి భక్తులు పసుపులేటి కృష్ణమోహన్ ఘన స్వాగతం పలికి శ్రీ సత్య సాయి చిత్రపటానికి పూమాలలు వేసి ప్రజలకు ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఆయన ప్రబోధించిన "ఉన్నది ఒకటే కులం మానవ కులం-ఉన్నది ఒక్కటే మతం ప్రేమ మతం, ఉన్నది ఒక్కటే భాష హృదయ భాష, ఉన్నది ఒక్కటే దైవం అతడే సర్వంతర్యామి శ్రీ సత్య సాయి అని అన్నారు. ఈ రథయాత్రలో ఏ విధమైన కానుకలు గాని, ప్రసాదాలుగాని సమర్పించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వేదుల జనార్ధనరావు, రేపాక గోపాలం కొఠారి మోహన్, సుబ్రహ్మణ్యం మాస్టర్, తనికెళ్ల సర్వేశ్వరరావు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం ఎమ్మెల్యే బొలిశెట్టి




**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 02 (మీ వార్త ప్రతినిధి)** ప్రతి ఒక్కరూ నడకతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించగలరని ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ 22వ వార్షికోత్సవం సందర్భంగా శశి కళాశాల వద్ద వాకర్స్ భవనంలో అధ్యక్షుడు తిరుమల సూరిబాబు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరోగ్యానికి నడక మంచి ఔషధమని, ప్రతి ఒక్కరూ యోగా, నడక వంటివి క్రమం తప్పకుండా చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నడక, షార్ట్ పుట్, స్లో సైక్లింగ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. వాకర్స్ సంఘ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వాకర్స్ జిల్లా గవర్నర్ వడుపు గోపాల్, ఆత్మీయ అతిథిగా సంస్థ వ్యవస్థాపకుడు కూచిపూడి వెంకట కృష్ణారావు పాల్గొన్నారు. అధ్యక్షుడు తిరుమల సూరిబాబు, కార్యదర్శి పత్తి శ్రీనివాస్, కోశాధికారి మల్లారెడ్డి కృష్ణారావు, సభ్యులు మాకా శ్రీనివాస్, కడియాల పరశురాం, కూచిపూడి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె మేలుకో... పరిశుభ్రతే మన లక్ష్యం!

నెల్లిపాకలో ఘనంగా గ్రామసభ

ప్రత్యేక అధికారి ఏడీ రమేష్ అధ్యక్షతన పథకాలపై అవగాహన



**ఎటపాక, అక్టోబర్ 2 మీ వార్త ప్రతినిధి:** ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం చట్టబద్ధ గ్రామసభ సమావేశం జరిగింది. ప్రతి సంవత్సరం పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం నిర్వహించే ఈ చట్టబద్ధ గ్రామసభకు ప్రత్యేక అధికారి ఏడీ రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 'రిఫార్మ్ ఉత్సవ్'లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న వివిధ రకాల సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు అధికారులు కూలంకషంగా వివరించారు. ముఖ్యంగా స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో గ్రామాల్లో తడి మరియు పొడి చెత్తను వేరువేరుగా సేకరించడం, తద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఎలా ఉంచుకోవాలో ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో చెత్తను విచ్చలవిడిగా పారేయకుండా పంచాయతీ సిబ్బందికి సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక పంచాయతీ కార్యదర్శి పి. సత్య ప్రసాద్, స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వర్ణ గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు ఎస్ ఎం సీ ఎన్నికలు





**పుల్లలచెరువు, అక్టోబర్ 2 ( మీ వార్త)** మండలంలోని నాలుగు ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 3 తేదీ శనివారం నాడు ఎస్ ఎం సి ఎన్నికలు జరగనున్నట్లు ఎంఈఓ లు ఎం వెంకట భాస్కర్, ఎం జె ఇందిరా ప్రసాద్ లు తెలిపారు. మండలంలో మొత్తం 62 పాఠశాలలు ఉండగా గత మంగళవారం నాడు 58 పాఠశాలల్లో ఎన్నికలు ముగిశాయి. కోరం లేని కారణంగా 4 పాఠశాలల్లో ఎన్నికలు వాయిదా పడడం జరిగింది. చాపలమడుగు, రంగన్నపాలెం, ఎం ఎర్రబాలెం, ఆర్ ఉమ్మడివరం పాఠశాలల్లో శనివారం నాడు ఎన్నికలు జరగనున్నట్లు అధికారులు తెలిపారు.

## బాల్య వివాహాలకు పాల్పడితే నాన్ బెయిలబుల్ కేసులు

పంచాయతీ అభివృద్ధి అధికారి తల్లాప్రగడ రవిచంద్ర హెచ్చరిక



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 02 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం చినతాడేపల్లి సచివాలయంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం బాల్య వివాహాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి తల్లాప్రగడ రవిచంద్ర మాట్లాడుతూ, బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడితే బెయిలు రాని కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సదస్సుకు హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు.శాఖల వారీగా గ్రామంలో జరుగుతున్న కార్యకలాపాలపై సచివాలయ ఉద్యోగులు సభకు వివరించారు. ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి ఉప్పలపాటి శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు చిటకన శ్రీనివాసరావు, అత్తంటి వెంకటరావు, మాజీ ఉప సర్పంచ్ చిట్టూరి కాశి, మాజీ ఎంపీటీసీ దూలపల్లి సత్తయ్య, తెలుగుదేశం నాయకులు పరిమి వెంకటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకే ఎస్ ఎల్ సి



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 02 (మీ వార్త ప్రతినిధి)** విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, భావ ప్రసార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో తాడేపల్లిగూడెం నారాయణ పాఠశాలలో విద్యార్థి సారథ్య సదస్సు (ఎస్ ఎల్ సి) నిర్వహించారు.ఈ సందర్భంగా పీపీ1, పీపీ2 విద్యార్థులు మొదటి సెమిస్టర్‌లో తాము నేర్చుకున్న పాఠ్యాంశాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో స్వయంగా వివరించారు. విద్యార్థులు ధైర్యంగా, ఆసక్తికరంగా తమ అభ్యాసాన్ని తల్లిదండ్రులకు వివరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విద్యార్థులు తమ అభ్యాసాన్ని తామే ప్రదర్శించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుత భావన, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ పి.రామిరెడ్డి, పరిశోధన మరియు అభివృద్ధి విభాగాధిపతి మరియా ప్యాట్రిక్, సమన్వయకర్త రాణి, ప్రధానోపాధ్యాయురాలు ఏ.యాన్సీ పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారు.

## నారా లోకేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్ర పటాలకు నివాళులు





**కాకినాడ : అక్టోబర్ 2 ( మీ వార్త ప్రతినిధి ):**మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గంలో ప్రతిఒక్కరూ పయనించాలని,లాల్ బహదూర్ శాస్త్రి పాలన ఆదర్శనీయమని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. మహాత్మా గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆరోగ్యం సహకరించని బాలకృష్ణ అభిమానికి నెలనెలా నగదు సహాయం అందించి అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీ ద్వారా పేదలకు వెజిటేబుల్ బిర్యాని పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్య ప్రసాద్ ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ కాలాడి వెంకటేష్ కడిమి ఏసు పేర్ల సంతోష్ ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# విలీన మండలాల న్యాయవాదుల సంఘం సమావేశం

**చింతూరు,అక్టోబర్ 02 మీ వార్త ప్రతినిధి :** ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మరియు పర్మనెంట్ మొబైల్ కోర్టు ఏర్పాటు కోసం విలీన మండలాల్లో అన్ని రాజకీయ పక్షాల తో మరియు ఆదివాసి సంఘాలతో కూర్చొని మాట్లాడుకుని రాజకీయ పక్షాల వాళ్లను ఆదివాసి సంఘాలను భాగస్వాములుగా చేసి కోర్టు సాధించాలని తీర్మానించడం జరిగింది . దీనిలో భాగంగా శనివారం నాడు వీ.ఆర్ పురం,కూనవరం మండలాలలో వివిధ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయటం ఆదివారం నాడు ఎటపాక చింతూరు మండలంలో వివిధ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయటం ఆ సమావేశం రాజకీయ పక్షాల అభిప్రాయం తీసుకోవటం అభిప్రాయాలు అన్నిటిని క్రోడీకరిస్తూ సంబంధిత అధికారులు అనగా జిల్లా జెంట్స్ హైకోర్టు ప్యానల్ జెంట్స్ ఆంధ్రప్రదేశ్ న్యాయ శాఖ మినిస్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు వారి నారా చంద్రబాబునాయుడు కి



వినతులు ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొడాలి శ్రీనివాస్ రావు గారు పాల్గొని విలీన మండలాల న్యాయవాదుల సంఘానికి మద్దతు తెలుపుతూ మీ పోరాటానికి నా పూర్తి సహకారం ఉంటుందని తెలియజేయడం జరిగింది . అలానే రంపచోడవరం బార్ అసోసియేషన్ యొక్క సహకారం కూడా తీసుకొని ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని కోరడం జరిగింది. రంపచోడవరం సీనియర్ న్యాయవాది సుక్క సంతోష్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో విలీన మండలాల న్యాయవాదుల సంఘం కన్వీనర్ ఇల్లా చిన్నారెడ్డి కో- కన్వీనర్లు ధర్మూల లక్ష్మీనారాయణ,ఈసంపల్లి శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు ఆవులూరి సత్యనారాయణ,పి నాగరాజ్ మోసం సంజీవరావు,మడివి రవితేజ,సోయం దుర్గ కామేష్,కే.రాంబాబు మల్లికార్జునరావు ప్రతాప్ ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్వచ్ఛంద సేవకులను గౌరవించుకోవడం మన బాధ్యత

**భీమవరంలో 69 మందికి స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర అవార్డులు అందించిన ఎమ్మెల్యే అంజిబాబు, జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ**

**భీమవరం ; అక్టోబర్ 2 మీ వార్త జిల్లా ప్రతినిధి.** స్వచ్ఛంద సేవకులను పారిశుధ్య కార్మికులను గౌరవించుకోవడం మన బాధ్యత అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం త్యాగరాజ భవనంలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం 69 మందికి స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర అవార్డ్స్ లను ఎమ్మెల్యే అంజిబాబు, జాయింట్ కలెక్టర్ కల్పశ్రీ లు అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమన్నారు. గాంధీ జయంతి సందర్భంగా స్వర్ణాంధ్ర



--స్వచ్ఛాంధ్ర అవార్డ్స్--2026 కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. పారిశుద్ధ్య కార్మికులు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను గుర్తించి సత్కరించుకోవడం మన బాధ్యత అని, అవార్డులకు ఎంపికైన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు.
జాయింట్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ





స్వచ్ఛత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో విశేష కృషి చేసిన వారిని గుర్తించి ప్రోత్సహించడమే స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రధాన ఉద్దేశమన్నారు. ప్లాస్టిక్ కవర్లలో చెత్తను వేసి బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# కోటిపల్లి--నరసాపురం రైల్వే లైన్‌కు ర రూ.100 కోట్లు కేటాయించడం హర్షణీయం

**మీడియా సమావేశంలో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్**

**అమలాపురం,మీ వార్త ప్రతినిధి,అక్టోబర్ 2**
కోటిపల్లి--నరసాపురం రైల్వే లైన్ ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర వాటాగా కూటమి ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించడంపై అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు హర్షం వ్యక్తం చేశారు. అమలాపురంలోని కిమ్స్ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ హరీష్ ఎంపీ మాట్లాడుతూ, కోటిపల్లి--నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం ఈ ప్రాంత ప్రజలకు శుభవార్త అన్నారు. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం మొదటి విడతగా రూ.100 కోట్లు కేటాయించిందని, రానున్న రోజుల్లో మిగిలిన విడతల నిధులను కూడా విడుదల చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా అదనపు నిధులు తీసుకువచ్చి రైల్వే లైన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే నిర్మించిన పిల్లర్లపై అవసరమైన స్ట్రక్చర్ పనులను పూర్తి చేసి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోటిపల్లి--నరసాపురం రైల్వే లైన్ పూర్తయితే కోనసీమ ప్రాంతానికి రవాణా సౌకర్యం



మరింత మెరుగుపడుతుందని ఎంపీ పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు, వ్యాపారులకు సరకు రవాణాకు, వ్యవసాయదారులు తమ పంటలను వివిధ మార్కెట్లకు తరలించేందుకు ఈ రైల్వే లైన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ ప్రాంత ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి కూడా రైల్వే లైన్ దోహదపడుతుందని తెలిపారు. తన తండ్రి, మాజీ లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి 75వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైల్వే ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అవసరమైన నిధులు సమకూర్చుకుని కోటిపల్లి--నరసాపురం రైల్వే లైన్‌ను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని ఎంపీ హరీష్ మాధుర్ స్పష్టం చేశారు.

# కె.జగన్నాధపురం లో గ్రామ సభ

**గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలపై విస్తృత చర్చ**

**అమలాపురం,మీ వార్త ప్రతినిధి,అక్టోబర్ 2**
అయినవిల్లి మండలంలోని కె.జగన్నాధపురం గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం పంచాయతీ సెక్రెటరీ కె.వెంకన్న ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గ్రామ సభలో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎంసీ డైరెక్టర్ మోర్త సత్తిబాబు, పీఏసీఎస్ చైర్మన్ నల్లా శ్రీను, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వరరావు, బీజేపీ మండల అధ్యక్షులు యనమదల వెంకటరమణ, టీడీపీ సీనియర్ నాయకులు మిద్దె పట్టాభి పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ కె.వెంకన్న మాట్లాడుతూ గ్రామంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలో పారిశు



ద్ధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, పలు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలోని ప్రతి ప్రాంతానికి సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా





చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను గ్రామ సభలో తెలియజేయడం ద్వారా వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం కల్పించడం పట్ల గ్రామ పెద్దలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ మట్టపర్తి వెంకటరమణ, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, ఉపాధి శ్రామికులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కూరాకుల రవీంద్ర జన్మదిన వేడుకలు.



**టీ నర్సాపురం, అక్టోబర్-02 (మీ వార్త ప్రతినిధి)** టీ నర్సాపురం మండలం సీతంపేట గ్రామంలో పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ, బీసీ సెల్ ఉపాధ్యక్షులు, పోలవరం నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు కూరాకుల రవీంద్ర యాదవ్ జన్మదిన వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీలుగుమిల్లి మండలం, పి. అంకంపాలెం ఎంపీటీసీ, టిడిపి సీనియర్ నాయకులు, పోలవరం నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు నాలి శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలి శ్రీను మాట్లాడుతూ రవీంద్ర మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకొని తెలుగుదేశం పార్టీకి, యాదవ సంఘానికి మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాకిరం గంగాధర్, ముసల బోయిన జగదీష్, సాయిల వెంకటేశ్వరరావు, పాకిరం వీర్రాజు, మువ్వ అనురాధ, రవీంద్ర . తర్వాత కొత్త ఇంక పేర్లు రాశావా యాదవ సంఘం నాయకులు. యాదవ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఫ్లై యాష్ బ్రిక్ యూనిట్ ఏర్పాటు

**చింతూరు,అక్టోబర్ 02 మీ వార్త ప్రతినిధి :** చింతూరు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఫ్లై యాష్ బ్రిక్ యూనిట్ ఏర్పాటు చేయడానికి సంబంధించి దరఖాస్తులు ఆహ్వానించ బడుతున్నాయి. ఆసక్తి మరియు అర్హత కలిగిన వారు 02-10-2026 నుండి 12-10-2026 వరకు దరఖాస్తులను సమర్పించవచ్చు. ఈ సమాచారాన్ని మీ వార్త పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.





# జర్నలిస్ట్ క్లబ్ ఏర్పాటుకు సహరించండి

**టిడిపి ఇన్చార్జ్ సీతారామలక్ష్మికి జర్నలిస్టుల వినతి**

**సహకరిస్తానని సీతారామలక్ష్మి హామీ**



**భీమవరం ; అక్టోబర్ 2 మీ వార్త జిల్లా ప్రతినిధి.** స్వాతంత్ర ఉద్యమంలో రాజకీయ రంగంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన పశ్చిమగోదావరి జిల్లా రాజధాని భీమవరంలో జర్నలిస్టుల క్లబ్ కు మంజూరు చేయించి నిర్మాణానికి సహకరించవలసిందిగా భీమవరం జర్నలిస్టులు భీమవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ , రాజ్యసభ మాజీ సభ్యులు తోట సీతారామలక్ష్మికి వినతిపత్రం అందించారు. గతంలో మీరు మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉండగా చాంబర్ ఆఫ్ కామర్స్ వెనుక ఉన్న మున్సిపల్ స్థలాన్ని మంజూరు చేయించారని జర్నలిస్టులు గుర్తు చేశారు. సాంకేతిక కారణాల వల్ల దాని అభివృద్ధి నిలిచిపోయిందని ఆ స్థలంలో తిరిగి క్లబ్ నిర్మాణానికి సహకరించవలసిందిగా సీతారామలక్ష్మికి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా జర్నలిస్ట్ క్లబ్ నిర్మాణానికి ప్రజా ప్రతినిధులతో పాటు తన సహకారం అందిస్తానని ఆమె జర్నలిస్టులకు హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమించినందుకువైయస్ షర్మిలారెడ్డికి ధన్యవాదాలు

**అరిగెల అరుణకుమారి**



**పెరవలి : అక్టోబర్ 2 మీ వార్త జిల్లా ప్రతినిధి.** నాపై నమ్మకం ఉంచి, నన్ను గౌరవించి మరొక్కసారి వైజాగ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలు ఇంచార్జి గా అరిగెల అరుణకుమారి, ని నియమించినందున రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై. ఎస్. షర్మిల రెడ్డి కి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.
అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి అందరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అరిగెల అరుణకుమారి, (బీఎస్సీ)ళి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మరియు కొవ్వూరు నుండి ఎమ్మెల్యే గా మూడు పర్యాయలు పోటీ చేసిన అభ్యర్థిని, మాజీ సర్పంచ్ రి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న ఆమెకు మరొకసారి కాంగ్రెస్ పార్టీ ఆమెను గుర్తించి వైజాగ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జిగా నియమించడం పట్ల పలువురు ఆమెను అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు.

# సంపంగి నేచురల్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం ; అక్టోబర్ 2 మీ వార్త జిల్లా ప్రతినిధి.** ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంచుకుంటే మన కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందని, రసాయనాలు వాడని నాచురల్స్ లభించే స్టోర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం నరసయ్య అగ్రహారంలో శుక్రవారం సంపంగి నేచురల్స్ ను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. సంపంగి గ్రూప్ కంపెనీ చైర్మన్ సంపంగి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భీమవరంలో మొదటి బ్రాంచ్ ను ప్రారంభిస్తున్నామని, అమెరికా, దుబాయ్, గాన, హైదరాబాద్ వంటి 12 కంట్రీస్ లో సంపంగి బ్రాంచ్ లున్నాయన్నారు. భీమవరం స్టోర్ మేనేజర్ సూరజ్ క్రిస్టీ మాట్లాడుతూ వంట గదిలో లభించే అన్ని రకాల ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందుబాటులో లభిస్తాయన్నారు. కార్యక్రమంలో మెడిద జాన్సన్, బుజ్జి, సంపంగి సురేష్, ఆకుల కృష్ణ, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం ఉపకార గారంలో ఖైదీల సమక్షంలో గాంధీ జయంతి వేడుకలు



**నరసాపురం ; అక్టోబర్ 2 మీ వార్త జిల్లా ప్రతినిధి.** భూమహాత్మా గాంధీ జయంతి ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పరిష్కరించు నరసాపురం స్థానిక ఉపకారిగారంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు జైలు పర్యవేక్షణ అధికారి టి. అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పదో అదనపు జిల్లా జడ్జి ఎ. వాసంతి, సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ ఎస్. రాజ్యలక్ష్మి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జైలు అధికారి టి. అప్పారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము మహాత్మా గాంధీ జయంతిని ఖైదీల సంక్షేమ దినోత్సవం గా నిర్వహిస్తున్నట్లు తెలిపారు జైలు శాఖ ద్వారా ఖైదీలకు అందిస్తున్న పరిహారం పరిశుభ్రత ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. పదో అదనపు జిల్లా న్యాయమూర్తి, ఎ. వాసంతి మాట్లాడుతూ గాంధీజీ పాటించిన సత్యం, ధర్మం అహింస మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. నేరాలకు దారి తీసే ప్రభువులకు దూరంగా ఉండాలని ఖైదీలకు హితవు పలికారు.

## లూటుకూర్రు జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్ ఏ శ్రీనివాసరావు



**మామిడికుదురు అక్టోబర్ 02 ( మీ వార్త విలేఖరి)** లూటుకుర్రు గ్రామపంచాయతీ వద్ద జాతిపిత మహాత్మ గాంధీ గారి 157 వ పుట్టినరోజు సందర్భంగా గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగినది ఈ గ్రామ సభలో పలు అంశాలు చర్చించి తీర్మానించడం అయినది ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఏ శ్రీనివాసరావు గారు అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ మాజీ సర్పంచ్ అడబాల తాతకాపు మరియు మాజీ ఉప సర్పంచ్ కోట బ్రహ్మానందం, మాజీ ఎంపీటీసీ నామన వెంకటేశ్వరరావు, బీసీ సెల్ మండల అధ్యక్షులు కడలి నూకరాజు, ఏపీవో , పంచాయితీ సెక్రటరీ పట్టి లింగం , మరియు ఎన్డీఏ నాయకులు, పీహెచ్సీ సిబ్బంది, డ్వాక్రా యానిమేటర్, ఏఎన్ఎంలు ఉపాధి హామీ సిబ్బంది మరియు శ్రామికులు వార్డు సభ్యులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రాజేశ్వరిదేవి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న -దళిత చైతన్య వేదిక నాయకులు



**మామిడికుదురు అక్టోబర్ 02 ( మీ వార్త విలేఖరి రవి)** మాజీ ఎమ్మెల్యే, రాజోలు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ పాముల రాజేశ్వరిదేవి జన్మదిన వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత చైతన్య వేదిక నాయకులు పాల్గొన్నారు. ఈ మేరకు శు క్రవారం వేగివారిపాలెంలో జరిగిన పాముల రాజేశ్వరిదేవి జన్మదిన వేడుకల్లో శాలువాతో రాజేశ్వరిదేవిని సత్కరించి పుష్పగుచ్ఛం అందించి దళిత చైతన్య వేదిక నాయకులు ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం దళిత చైతన్య వేదిక నాయకుల సమక్షంలో జన్మదిన కేక్ ను కట్ చేసిన రాజేశ్వరిదేవి కేక్ ను అందరికీ పంచిపెట్టారు. పార్టీలకు అతీతంగా బాబాసాహెబ్ అంబేద్కర్ మహానీయుణ్ణి ఆశయ సాధనలో ముందుకు వెళుతున్న దళిత చైతన్య వేదిక నాయకులను ఈ సందర్భంగా పాముల రాజేశ్వరిదేవి అభినందిస్తున్నట్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేదిక నాయకులు బత్తుల మురళీకృష్ణ, చిలకపాటి శ్రీధర్, లిఖితపూడి బుజ్జి, మందపాటి మధు, బొడ్డపల్లి ప్రసాద్, గోగి మోహన్, మెడబల శ్యాంశేఖర్, కాకర్ల డేనియల్, విప్పర్తి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యుల టీమ్ వర్క్‌తో మూడు ప్రాణాలకు పునర్జన్మ..

**భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో విజయవంతమైన సిజేరియన్**

**సకాలంలో స్పందించిన వైద్యులు,**

**108 సిబ్బందికి సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నే రవి అభినందనలు**

**భద్రాద్రి కొత్తగూడెం** అర్ధరాత్రి వేళలో ఎదురైన అత్యవసర ప్రసవ పరిస్థితిలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, 108 సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి తల్లి, శిశువుల ప్రాణాలను కాపాడేందుకు చేసిన కృషి అభినందనీయమని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి పేర్కొన్నారు. మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ పరిధిలోని విప్పలగుంపు గ్రామానికి చెందిన బాడిషా భీమా, భర్త రమేష్ గర్భిణిగా మణుగూరు 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో మొదటి శిశు వు సాధారణ ప్రసవం ద్వారా జన్మించినట్లు తెలిపారు. అయితే రెండో శిశువు ప్రసవం విషయంలో పరిస్థితి క్లిష్టంగా మారడంతో వైద్యులు అప్రమత్తమయ్యారు. సమయం వృథా చేయకుండా మెరుగైన అత్యవసర వైద్య సేవల కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించాల్సిన అవసరాన్ని గుర్తించారు. రాత్రి సుమారు 12:30 గంటల సమయంలో మణుగూరు 100 పడకల ఆసుపత్రి నుంచి 108 అత్యవసర వాహనం ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి గర్భిణిని తరలించారు. అర్ధరాత్రి సమయంలో అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని 108 సిబ్బంది వేగంగా స్పందించడంతో పాటు, భద్రాచలం వైద్య బృందం కూడా ముందస్తు సమన్వయంతో చికిత్సకు సిద్ధమైనట్లు కర్నే రవి తెలిపారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో వైద్య బృందం

## జాతీయ స్థాయి యోగా పోటీల్లో రజత పతకాలు సాధించిన శ్రీ ప్రకాష్ విద్యార్థులు



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి,** అక్టోబరు 2 : సిబిఎస్ఇ జాతీయ స్థాయి యోగా పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు రజత పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ కె రవి తెలిపారు. హరియానా రాష్ట్రం కర్నాల్ నందు సెప్టెంబరు 25 నుండి 28 వరకు జరిగిన జాతీయ స్థాయి యోగా పోటీలలో గ్రూపు పోటీల విభాగంలో ద్వితీయ స్థానం సాధించి రజత పతకాలు సాధించారని తెలిపారు. గ్రూప్ యోగా నందు 1 బండారు దేవాన్ష్ నాయుడు 2 పినపాత్రుని సోహన్ 3 చింతకాయల జయదీప్ 4 చింతా రక్షిత్ 5 కాలిబోయిన వెంకట్ పాల్గొన్నారు. ఇంతటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపాల్ ఎం.వి.వి.ఎస్ మూర్తి, యోగా గురువులు సురేష్, జయంతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు అభినందనలు తెలిపారు.

## గాంధీజీ ఆశయాలేస్ఫూర్తిగా ముందుకు సాగాలి

**మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓలేటి నరసింహమూర్తి**



**కోరుకొండ, అక్టోబర్ 2 (మీ వార్త ప్రతినిధి):** కోరుకొండ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల ఆర్యవైశ్య అధ్యక్షులు ఓలేటి నరసింహమూర్తి ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో ఉన్న మహాత్మా గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓలేటి నరసింహమూర్తి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత మార్గాలు నేటి సమాజానికి ఎంతో అవసరమన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అలాగేసభ్యులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దేశ శాంతి, సౌభ్రాతృత్వం, ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు స్వామి శ్రీను, కప్పలస్వామి, ఓబిలిశెట్టి సాయి, సత్యవరపు రాజాపండు తదితరులు పాల్గొన్నారు.

## ఉషాన్ బీ కి అండగా నూతన పెన్షన్



**కుక్కునూరు అక్టోబర్ 2 (మి వార్తా ప్రతినిధి)** గత మూడు నెలల క్రితం మృతి చెందిన షేక్ ఉషాను కుటుంబానికి అండగా నిలుస్తూ, ఆమె భార్య ఉషాన్ బీకి నూతన పెన్షన్ అందజేసినట్లు తెలిపారు. షేక్ ఉషా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ నేపథ్యంలో కుటుంబానికి కొంతమేర ఆర్థిక, సామాజిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ రోజు ఉషాన్ బీకి నూతన పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉషాను బీ కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నూతన పెన్షన్ అందించడం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గుర్రం ఉదయ్, బాసినేని రాంబాబు, వింజరం పంచాయతీ డిజిటల్ ఆపరేటర్ ఘంటసాల మహేష్, శీదర్ల అంజి, కనుకు రామకృష్ణ, కుమ్మరపల్లి చంటి, గడిదేసి రాము, కూరకుల గోపి పాల్గొనారు

## తెలుగుదేశం కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 02 (మీ వార్త ప్రతినిధి)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం కార్యాలయంలో గ్రీవెన్స్ - ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంఛార్జ్, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) ఆధ్వర్యంలో ఈ వేదికను నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల నుండి బాబ్జి వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అనంతరం పెంటపాడు మండలం ప్రత్తిపాడు గ్రామానికి చెందిన మాముడూరి బేబికి తెలుగుదేశం పార్టీ ప్రమాద భీమా కింద రూ. 5 లక్షల చెక్కును, పరిమెళ్ల గ్రామానికి చెందిన మాచవ వెంకటరత్నంకు రూ. 1,06,995 ల ఎల్ఓసీని అందజేశారు. ఈ కార్యక్రమంలో కిలపర్తి వెంకట్రావు, పద్మనాభుని మురళి, గురుజి సూరిబాబు, ముప్పిడి రమేష్, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్సింగ్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే అంజిబాబు అభినందనలు



**భీమవరం ; అక్టోబర్ 2 మీ వార్త జిల్లా ప్రతినిధి.** నేషనల్ పెన్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చి సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ ను సాధించడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. సెప్టెంబర్ 28న జమ్మూ కాశ్మీర్ లో జరిగిన నేషనల్ పెన్సింగ్ కాంపిటీషన్ లో భీమవరం విశ్వకవి స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో విద్యార్థులను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. 4వ తరగతి చదువుతున్న ఏం హర్షిత్ సాయివర్మ సిల్వర్ మెడల్, కే జోయితశ్రీ బ్రాంజ్ మెడల్ ను సాధించారని వారిని అభినందించారు. విశ్వకవి స్కూల్ డైరెక్టర్ పొట్లూరి రఘుబాబు మాట్లాడుతూ 21 రాష్ట్రాల నుంచి నెహనల్ పెన్సింగ్ పోటీల్లో పాల్గొనగా వారిలో తమ విద్యార్థి హర్షిత్ సాయివర్మ విశేషంగా ప్రతిభ కనబర్చి సిల్వర్ మెడల్ ను సాధించడం మన జిల్లాకే గర్వకారణమన్నారు. అనంతరం విద్యార్థులకు మెడల్స్ వేసి ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. వబిలిశెట్టి రామకృష్ణ, యర్రంశెట్టి శివకృష్ణ, యర్రంశెట్టి లక్ష్మణ్, ఆకుల కృష్ణ, రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నరసాపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**నర్సాపురం : అక్టోబర్ 2 మీ వార్త జిల్లా ప్రతినిధి.** శుక్రవారం (అక్టోబర్ 2) గాంధీ జయంతి సందర్భంగా నరసాపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చిలకలపూడి పరిధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



**మచిలీపట్నం అక్టోబర్ 2(మీ వార్త ప్రతినిధి)** ఈరోజు యు పి హెచ్ సి చిలకలపూడి పరిధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగింది. మరియు హెల్త్ ఎడ్యుకేషన్ గురించి చెప్పటం జరిగింది. మరియు ఫీవర్ సర్వే చేయటం జరిగింది ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్స్ రాఘవేంద్ర రావు , భట్రాజు సూరిబాబు , హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వర రావు , ఏ ఎన్ ఎమ్ పుష్పలత , ఆశ వర్కర్స్ కర్ర మాణిక్యం, కె. నాగ కుమారి వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## ఉల్లింగీపాలెం సచివాలయం ఏరియా లోఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో



**మచిలీపట్నం అక్టోబర్ 2(మీ వార్త ప్రతినిధి)** ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ఈ రోజు ఉల్లింగిపాలెం సచివాలయం ఏరియా లో దీని వలన దోమలను అరికట్టే భాగంలో నీరు నిల్వ ఉన్నా కుంతలలో ఆయిల్ బాల్స్ వేయటం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి .రాఘవేంద్రరావు బి .సూరిబాబు ఎమ్ పి హెచ్ ఏ బాబా రామ్మోహన్ ఏ ఎన్ ఎమ్ జ్యోతి ఆశ నాగలక్ష్మి సరోజినీ పాల్గొన్నారు.

## చెయ్యేరు గున్నేపల్లిలో గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు



**ముమ్మిడివరం అక్టోబర్ 2 మీవార్త ప్రతినిధి** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం చెయ్యేరు గున్నేపల్లిలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గున్నేపల్లి పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మరియు ఎంపిడిఓ జె.ఎల్.ఎన్.దీక్షితులు పాల్గొన్నారు గ్రామసభలో ప్రజలకు పలు సమస్యలపై అవగాహన కల్పించారు గ్రామంలో త్రాగు నీరు సమస్య ఎక్కువగా వుందని దానికి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గోలకోటి దొరబాబు, తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గొలకోటి భాస్కర రామమూర్తి, గొలకోటి తాతాజీ, గొలకోటి రాజబాబు, గొలకోటి సాయిబాబు సకిలే వెంకటేశ్వరరావు బోగిశెట్టి శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి కె.ఇందుమతికృష్ణవేణి, సచివాలయం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, వెలుగు సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హాలీవుడ్ రేంజ్‌లో ఎన్టీఆర్ 'డ్రాగన్'.. గూస్‌బంప్స్ తెప్పించే మూడు యాక్షన్ బ్లాక్స్!

టాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పాన్-ఇండియా చిత్రం 'డ్రాగన్'. యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ప్రశాంత్ నీల్ సినిమాలంటేనే విజువల్ వండర్స్, ఎమోషనల్ డెప్త్ మరియు గూస్‌బంప్స్ తెప్పించే యాక్షన్ ఎపిసోడ్స్ ప్రధాన ఆకర్షణగా ఉంటాయి. అయితే ఈసారి 'డ్రాగన్' కోసం నీల్ ఆ అంచనాలకు మించి రెట్టింపు స్థాయిలో యాక్షన్ ప్లాన్ చేసినట్లు సమాచారం. కేవలం సాధారణ కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లా కాకుండా, హాలీవుడ్ స్థాయి సాంకేతిక విలువలతో విజువల్ విందుగా ఈ చిత్రాన్ని మలచడానికి చిత్ర యూనిట్ చాలా శ్రమిస్తోంది. ముఖ్యంగా సినిమాలో ప్రత్యేకంగా డిజైన్ చేసిన మూడు భారీ యాక్షన్ బ్లాక్స్ ఈ చిత్రానికి ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. ప్రతి ఫైట్ సీక్వెన్స్‌కు బలమైన భావోద్వేగ నేపథ్యం ఉండేలా ప్రశాంత్ నీల్ ఈ సన్నివేశాలను తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. సినిమా ప్రారంభంలో వచ్చే జైల్ ఫైట్ గురించి ఇప్పటికే సోషల్ మీడియాలో భారీ చర్చ నడుస్తోంది. అత్యంత క్లిష్టమైన సెట్టింగుల మధ్య, భారీ హంగులతో తెరకెక్కించిన ఈ సీక్వెన్స్ ప్రేక్షకులను సీట్లలో కదలకుండా కట్టిపడేయడం ఖాయమని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఇక చిత్రంలోనే అత్యంత శక్తివంతమైన ఎపిసోడ్‌గా కాళీమాత ప్రాంగణం ఫైట్ నిలవబోతోంది. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్స్, ఆర్ట్ డిపార్ట్‌మెంట్ సృష్టించిన మ్యాజిక్ ఈ ఫైట్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లనున్నాయి. కాళీమాత ప్రాంగణం నేపథ్యంలో వచ్చే ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో ఎన్టీఆర్ మాస్ అండ్ రౌద్ర రూపం థియేటర్లలో ప్రేక్షకులకు పూనకాలు తెప్పించడం పక్కా. అలాగే ఈ మూడు యాక్షన్ బ్లాక్స్‌లో అత్యంత క్రూరమైన మరియు భావోద్వేగంతో కూడిన బ్లడ్ ఫైట్ ఎపిసోడ్ సినిమాకే అసలైన హైలైట్‌గా నిలవబోతున్నట్లు సమాచారం. ఇది సాధారణ పోరాటంలా కాకుండా ఒక సర్వైవల్ వార్ లా సాగుతుంది. ప్రశాంత్ నీల్ తనదైన శైలిలో రక్తపుటేరులు పారేలా, ప్రతి ఫ్రేమ్‌లోనూ ఇంటెన్సిటీ మిస్ కాకుండా దీన్ని రూపొందించారు. ఈ మూడు భారీ యాక్షన్ బ్లాక్‌లు సినిమా రన్టైమ్‌లో కీలక మలుపులుగా నిలుస్తూ, కథను పరుగులు పెట్టించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని సమాచారం. వెండితెరపై ఈ విజువల్ వండర్‌ను చూస్తున్నప్పుడు ప్రేక్షకులు మైమరచిపోవడం ఖాయమనే మాట బాక్సాఫీస్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది.






# బాక్సాఫీస్ వద్ద దసరా పోరు.. 'ది ప్యారడైజ్' బాటలో 'రణబాలి'!

సినిమా రంగంలో బాక్సాఫీస్ లెక్కలు ఎప్పుడూ మారుతాయన్న సంగతి తెలిసిందే. ఒక సినిమా సాధించిన విజయాలు లేదా రికార్డులు తదుపరి సినిమాలకు ఒక బెంచ్‌మార్క్‌గా మారుతుంటాయి. తాజాగా నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన 'ది ప్యారడైజ్' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్‌లను నమోదు చేసి సంచలనం సృష్టించింది. ఈ సినిమాకు ఒక వైపు నుంచి మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, కేవలం నాలుగు రోజుల్లోనే ఈ సినిమా రూ. 155 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు యూనిట్ వర్గాలు వెల్లడించాయి. ఇక నాని కెరీర్‌లో ఇటువంటి భారీ వసూళ్లు సాధించడం ఆయన స్టార్‌డమ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లినట్లు ట్రేడ్ పండితులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో అదే బాక్సాఫీస్ సెంటిమెంట్‌ను రిపీట్ చేయడానికి టాలీవుడ్ మరో భారీ చిత్రంతో సిద్ధమవుతోంది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా టాలెంటెడ్ డైరెక్టర్ రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రణబాలి'. స్వాతంత్ర్య ఉద్యమ నేపథ్యంలో, ఆ కాలంలోని కరువు పరిస్థితుల సృష్టితో పాటు ఒక సరికొత్త ఆత్మకథాత్మక లేదా మిస్టరీ అంశంతో ఈ సినిమా రూపొందుతున్నట్లు సమాచారం. దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం అత్యంత భారీ ఎత్తున విడుదలకు ముస్తాబవుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్లు, డాక్యుమెంటరీ సిరీస్ వీడియోలు మరియు పోస్టర్లు ఈ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. 'ది ప్యారడైజ్' సినిమాకు ఏ విధంగానైతే బలమైన పాజిటివ్ బజ్ క్రియేట్ అయిందో, 'రణబాలి' విషయంలోనూ మేకర్స్ అదే వ్యూహంతో విజయవంతమయ్యారు. ఈ చిత్ర దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ గత చిత్రాలైన 'టాక్సీవాలా', 'శ్యామ్ సింగరాయ్' విభిన్న కథాంశాలతో ప్రేక్షకులను అలరించాయి. ఆయన నుంచి వస్తున్న మరో పీరియాడికల్ డ్రామాపై భారీ అంచనాలు ఉండటంలో ఆశ్చర్యం లేదు. మరోవైపు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంట తెరపై కనిపించనుండటం, ముఖ్యంగా వీరిద్దరి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి 'యూ/ఏ' (ఖ/ూ) సర్టిఫికెట్ లభిస్తే, ఫ్యామిలీ ఆడియన్స్ కూడా పెద్ద ఎత్తున థియేటర్లకు క్యూ కట్టే అవకాశం ఉంది. దసరా సెలవుల జోరుతో 'రణబాలి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి. ఇక త్వరలోనే విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్‌తో ప్రస్తుత హైప్ మరింత రెట్టింపు కావడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఎదురుచూపులకు తెర.. 'హనుమాన్ అంశ్' తెలుగు రిలీజ్ డేట్ ఫిక్స్!

కేవలం రూ. 1.8 కోట్ల చిన్న బడ్జెట్‌తో తెరకెక్కి ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన చిత్రం 'హనుమాన్ అంశ్'. ఈ సినిమాను తెలుగులో విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అనౌన్స్‌మెంట్ అయితే చేశారు కానీ ఇప్పటివరకు ఎటువంటి అప్‌డేట్ లేదు. అయితే తాజాగా ఈ సినిమా విడుదలపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని తెలుగులో అక్టోబర్ 9న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. వాస్తవానికి ఈ సినిమా తెలుగు వెర్షన్ సెప్టెంబర్ 18నే విడుదల కావాల్సి ఉంది. అయితే త్రివిక్రమ్ శ్రీనాథ్ తన ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బేనర్ ద్వారా ఈ రిలీజ్ నుండి తప్పుకోవడం, హైదరాబాద్‌లో జరగాల్సిన తెలుగు టీజర్ లాంచ్ ఈవెంట్ రద్దు కావడంతో ఈ సినిమా తెలుగు విడుదల కొద్ది రోజులు వాయిదా పడింది. తాజాగా హోంబలే ఫిలింస్ రంగంలోకి దిగి తెలుగు రిలీజ్ బాధ్యతలను తీసుకుంది. విశాల్ చతుర్వేది దర్శకత్వంలో నీమ్ కరోలి బాబా జీవిత చరిత్ర ఆధారంగా ఆధ్యాత్మిక డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం, ఇప్పటికే రూ. 400 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. శోభినావ్ సత్య నేమ్ కరోలి బాబా పాత్రలో నటించిన ఈ డివైన్ డ్రామా అక్టోబర్ 9న తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది.




# మోహన్‌లాల్‌తో నటించడం ఆశీర్వాదం.. భాగ్యశ్రీ బోర్సే ఎమోషనల్ పోస్ట్ వైరల్

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న నటి భాగ్యశ్రీ బోర్సే ఇప్పుడు మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఆపరేషన్ గంగా' సినిమాతో ఆమె మాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నారు. తాజాగా మోహన్‌లాల్‌తో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేసిన భాగ్యశ్రీ.. ఆయనతో కలిసి పనిచేస్తున్న అనుభవాన్ని వివరిస్తూ రాసిన మాటలు ఇప్పుడు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మోహన్‌లాల్‌తో కలిసి నటించడం తనకు ఆశీర్వాదంగా భావిస్తున్నానని భాగ్యశ్రీ పేర్కొన్నారు. షూటింగ్‌లో ప్రతి రోజూ ఆయన నుంచి ఎంతో నేర్చుకుంటున్నానని, ఆయన చూపు ద్వారా సినిమాను మరో కోణంలో చూడగలుగుతున్నానని తెలిపారు. మోహన్‌లాల్‌తో కలిసి దిగిన ఫొటోను పంచుకున్న భాగ్యశ్రీ.. ఆయనపై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. మోహన్‌లాల్‌కు సహనటిగా ఉండటం తనకు ఒక ఆశీర్వాదంలా అనిపిస్తోందని తెలిపారు.ప్రతి రోజు షూటింగ్‌లో ఆయనను చూస్తూ సినిమాను ఎలా చూడాలో నేర్చుకుంటున్నానని, ఆయనలో ఉన్న ప్రతిభ నిజంగా అద్భుతమని ప్రశంసించారు. ఒక సీనియర్ నటుడితో కలిసి పనిచేసే అవకాశం రావడం తనకు ఎంతో ప్రత్యేకమైన అనుభవమని ఆమె పేర్కొన్నారు. భాగ్యశ్రీ చేసిన ఈ పోస్టు మోహన్‌లాల్ అభిమానుల దృష్టిని ఆకర్షించింది.



కొత్త నటి తన సహనటుడైన మోహన్‌లాల్ గురించి ఇంత ఆప్యాయంగా, గౌరవంగా మాట్లాడటంపై అభిమానులు స్పందిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే 'ఆపరేషన్ గంగా' సినిమాతో మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. ఈ చిత్రంలో ఆమె మోహన్‌లాల్‌తో కలిసి నటిస్తున్నారు. తెలుగులో ఇప్పటికే సినిమాలు చేసిన భాగ్యశ్రీకి ఈ చిత్రం మరో ముఖ్యమైన అవకాశం అని చెప్పొచ్చు. విష్ణు మోహన్ దర్శకత్వం వహిస్తున్న 'ఆపరేషన్ గంగా' సినిమాకు సంబంధించిన జార్జియా షెడ్యూల్ తాజాగా పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో మోహన్‌లాల్, భాగ్యశ్రీ బోర్సేతో పాటు బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ కూడా షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం. ఈ సినిమా 2022లో రష్యా--ఉక్రెయిన్ యుద్ధ సమయంలో ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తీసుకురావడానికి భారత ప్రభుత్వం చేపట్టిన తరలింపు కార్యక్రమం నేపథ్యంలో తెరకెక్కుతోంది.ఆ సమయంలో వేలాది మంది భారతీయులు ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయారు. వారిని సురక్షితంగా భారత్‌కు తీసుకురావడానికి చేపట్టిన భారీ తరలింపు చర్యలే ఈ సినిమాకు ప్రధాన నేపథ్యంగా నిలవనున్నాయి.